## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం





మా పాఠకులకు,
రిపోర్టర్లకు,
శ్రేయోభిలాషులకు,
మిత్రులకు శివరాత్రి
శుభాకాంక్షలు.
ఈ పండుగ రోజు
ఆ పరమశివుని
ఆశీస్సులు మీపై
ఉండాలని కోరుకుంటూ..



ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి

సంపుటి: 03 సంచిక : 206 బుధవారం, ఫిబ్రవరి 26, 2025 ఎడిటర్:వేణుగోపాల్‌రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2




## ఏపీలోని నౌకాశ్రయాన్ని కలిపేలా ప్రత్యేక రైలు, రోడ్డు రవాణా మార్గాన్ని ఏర్పాటు చేస్తాం: రేవంత్

**ప్రపంచ లైఫ్ సెన్సెస్ రాజధానిగా హైదరాబాద్ మారిందన్న రేవంత్**

**పరిశోధనలు, ఆవిష్కరణలను ప్రోత్సహిస్తున్నామన్న ముఖ్యమంత్రి**

**పదేళ్లలో ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని మారుస్తామన్న రేవంత్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నౌకాశ్రయాన్ని కలిపేలా ప్రత్యేక రైలు, రోడ్డు రవాణా మార్గాన్ని ఏర్పాటు చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహిస్తోన్న బయో ఆసియా సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, హైదరాబాద్ ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా మారిందని అన్నారు. ఈ సదస్సుతో హైదరాబాద్‌కు అంతర్జాతీయంగా పేరు వచ్చిందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ప్రపంచ ప్రసిద్ధ ఫార్మా, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్, బయోటెక్ కంపెనీలు ఉన్నాయని అన్నారు. పరిశోధనలు, ఆవిష్కరణలను ప్రోత్సహించేలా తమ ప్రభుత్వ విధానాలు ఉన్నాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఉన్నత విద్యపై పెట్టుబడులు బాగా పెరిగాయని వివరించారు. ఎందరో శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు, ఇంజినీర్లను తయారుచేశామని పేర్కొన్నారు. నిపుణుల కృషితో జీనోమ్ వ్యాలీని ఏర్పాటు చేసుకున్నామని ఆయన తెలిపారు. పదేళ్లలో ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని మారుస్తామని ఆయన అన్నారు. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ సహా భారీ ప్రాజెక్టులు వస్తున్నట్లు చెప్పారు. భారత ఎలక్ట్రిక్ వాహనాల రాజధానిగా హైదరాబాద్ మారిందని అన్నారు. దేశంలోనే అత్యధిక ఎలక్ట్రానిక్ వాహనాల విక్రయం హైదరాబాద్?లోనే నమోదవుతోందని అన్నారు. తెలంగాణ ఆర్టీసీలోకి 3 వేల ఎలక్ట్రిక్ బస్సులను తీసుకువస్తున్నామని ఆయన అన్నారు. ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకు మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా చేస్తామని తెలిపారు. ప్రపంచంలోని అతిపెద్ద తయారీ కేంద్రాల్లో హైదరాబాద్ ఒకటి అనేలా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. చైనా ప్లస్ వన్ అవసరాలు తీర్చే కేంద్రంగా నగరాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రపంచం నలుమూలల నుండి పెట్టుబడులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్‌ను రేడియల్ రోడ్లతో అనుసంధానం చేస్తామని అన్నారు. రేడియల్ రోడ్లకు ఇరువైపులా క్లస్టర్లను అభివృద్ధి చేస్తామని అన్నారు. రాష్ట్రంలో మెగా డ్రైపోర్టును అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఆవిష్కరణలు పరిశోధన, తయారీ, నైపుణ్యాల కేంద్రంగా హైదరాబాద్ మారాలని ఆకాంక్షించారు. అమెజాన్ సంస్థ హైదరాబాద్‌లో తన కార్యకలాపాలను విస్తరించిందని

(మిగతా 2వ పేజీలో)



## మే నెలలో తల్లికి వందనం అమలు వెంటనే అన్నదాత పథకం: సీఎం చంద్రబాబు

**సూపర్-6 హామీల అమలుపై ప్రశ్నిస్తున్న వైసీపీ.. అసెంబ్లీలో నేడు చంద్రబాబు కీలక ప్రకటన**

**ఎన్ని ఇబ్బందులున్నా, మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తామని వెల్లడి**

సూపర్-6 హామీల అమలుపై ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేస్తోందంటూ వైసీపీ నేతలు విమర్శిస్తుండడంతో... సీఎం చంద్రబాబు నేడు అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. మే నెలలో తల్లికి వందనం పథకం అమలు చేస్తామని, ఆ వెంటనే అన్నదాత పథకం తీసుకువస్తామని చెప్పారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రతి హామీని అమలు చేస్తామని స్పష్టం చేశారు. "విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ నియామకాలు పూర్తిచేస్తాం. తల్లికి వందనం పథకంలో... ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి రూ.15 వేల చొప్పున ఇస్తాం. సాగుకు భరోసా ఇచ్చేలా రైతన్నకు కేంద్రం ఇచ్చే సాయంతో కలిపి మూడు విడతల్లో రూ.20 వేలు అందజేస్తాం. చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.20 వేల ఆర్థికసాయం చేస్తాం" అని చంద్రబాబు వివరించారు.

## గవర్నర్ అంటే అంత లెక్కలేనితనమా?: పవన్‌కల్యాణ్

ఏపీ అసెంబ్లీ సమావేశాల ప్రారంభం రోజున గవర్నర్ ప్రసంగం

తీవ్ర నిరసనలు తెలిపిన వైసీపీ సభ్యులు

నేడు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ

వైసీపీ సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేసిన పవన్ కల్యాణ్



ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభం రోజున గవర్నర్ ప్రసంగం సందర్భంగా వైసీపీ సభ్యులు వ్యవహరించిన తీరుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్రస్థాయిలో స్పందించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై నేడు అసెంబ్లీలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా పవన్ ప్రసంగిస్తూ... గౌరవ గవర్నర్ గారు ప్రసంగిస్తుంటే వైసీపీ నేతలు దారుణంగా ప్రవర్తించారని మండిపడ్డారు. ఇలాంటి నేతలను ఇన్ని సంవత్సరాలుగా చంద్రబాబునాయుడు గారు ఎలా తట్టుకుని నిలబడగలిగారా? అని నిన్నటి ఘటన తర్వాత నాకనిపించింది అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. చంద్రబాబు గారికి హ్యాట్సాఫ్.. అలాంటి వారిని ఎదుర్కోవాలంటే ఎంతో ధైర్యం, తెగువ ఉండాలి. నిన్న సభలో గొడవ చేసిన వైసీపీ నేతలు... గవర్నర్ గారు సుప్రీంకోర్టు జడ్జిగా ఉన్నప్పుడు ఆయన కళ్లలోకి చూడగలిగేవారా? చట్టాలు చేయాల్సిన వారే ఉల్లంఘిస్తే ఎలా? నిబంధనలు మాకు పట్టవనేలా వైసీపీ నాయకులు ప్రవర్తిస్తున్న తీరు ప్రజలంతా గమనిస్తున్నారు. గత ఐదేళ్లుగా వారు చేసిన అరాచకాలు, దౌర్జన్యాలు, గొడవలు భరించలేకే ప్రజలు మా మీద నమ్మకంతో ఇంతటి బాధ్యతనిచ్చారు. పరిపాలనలో

(మిగతా 2వ పేజీలో)



## 'అప్పుడు సీబీఐ దర్యాప్తు అంటూ హోరెత్తించారు.. ఇప్పుడు ఆ ఊసే లేదే'

::: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



## ప్రభుత్వానికి రూ.2వేల కోట్ల నష్టం.. ఢిల్లీ మద్యం పాలసీపై కాగ్ రిపోర్ట్

ఢిల్లీ : దేశ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ కుంభకోణంతో ప్రభుత్వానికి రూ.2002 కోట్ల రూపాయల నష్టం వాటిల్లినట్లు కాగ్ నివేదిక తెలిపింది. ఢిల్లీ అసెంబ్లీలో బీజేపీ ప్రభుత్వం కాగ్ నివేదికను ప్రవేశపెట్టింది. తాజా కాగ్ నివేదికతో కోర్టు విచారణ మరింత బలోపేతం అవుతుందని బీజేపీ వర్గాలు అంటున్నాయి. కాగా, నవంబర్ 2021 నుంచి సెప్టెంబర్ 2022 వరకు నూతన మద్యం విధానం కొనసాగింది. కుంభకోణం వెలుగు చూడడంతో నూతన మద్యం విధానం రద్దయ్యింది. ఈ లిక్కర్ స్కామ్‌లో అరవింద్ కేజ్రీవాల్ , మనీష్ సిసోడియా, కవిత సహా పలువురు కీలక నేతలు జైలు శిక్షను అనుభవించారు.

## ఎస్ఎల్‌బీసీ దేశంలోనే అత్యంత క్లిష్టమైన సొరంగం: సహాయక చర్యలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**సొరంగంలో చిక్కుకున్న వారి ప్రాణాలను కాపాడేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నాం**

**ప్రభుత్వం పరంగా చేయాల్సినదంతా చేస్తున్నామన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**బీఆర్ఎస్ హయాంలో జరిగిన ప్రమాదాలపై రాజకీయాలు చేయలేదన్న మంత్రి**



దేశంలోనే ఎస్ఎల్‌బీసీ అత్యంత క్లిష్టమైన సొరంగమని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సొరంగంలో చిక్కుకుపోయిన వారి ప్రాణాలను కాపాడేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నామని ఆయన అన్నారు. ఎస్ఎల్‌బీసీ వద్ద జరుగుతున్న సహాయక చర్యలపై ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం పరంగా చేయాల్సిందంతా చేస్తున్నామని అన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు రేపు మరికొందరు నిపుణులు రానున్నారని తెలిపారు. ఎన్జీఆర్ఐ, బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ నిపుణులు వస్తున్నట్లు చెప్పారు. ఆర్మీ, నేవీ, జీఎస్ఐ, ఎన్డీఆర్ఎఫ్ సంస్థలకు చెందిన నిపుణులు ఈ సహాయక చర్యల్లో

(మిగతా 2వ పేజీలో)

# 5 లక్షల కొత్త కొలువులు!

## బయో ఆసియా 2025 సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

## హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ఫార్మా, లైఫ్ సైన్స్, బయోటెక్ కంపెనీలు

## రెండురోజుల సదస్సు ప్రారంభించిన సీఎం.. రాష్ట్రంలో కొత్తగా లైఫ్ సైన్సెస్ వర్సిటీ: మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్: లైఫ్ సైన్సెస్ రంగంలో పెట్టుబడుల సాధన ద్వారా రాష్ట్రంలో 5 లక్షలకు పైగా కొత్త ఉగ్యోగాలను సృష్టించాలని తమ ప్రభుత్వం భావిస్తోందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి తెలిపారు. ఔటర్ రింగు రోడ్డుతో పాటు కొత్తగా నిర్మితమయ్యే రీజినల్ రింగు రోడ్డు నడుమ ఫార్మా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఇటీవల దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా తెలంగాణ రూ.1.8 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించిందని వెల్లడించారు. తద్వారా విభిన్న రంగాల్లో సుమారు 50 వేల ఉద్యోగాల కల్పన జరుగుతుందన్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో గత ఏడాది 150కి పైగా ప్రాజెక్టుల్లో రూ.40 వేల కోట్ల పెట్టుబడులు సాధించామని వివరించారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో మంగళవారం ప్రారంభమైన రెండురోజుల 'బయో ఆసియా 2025' సదస్సును సీఎం ప్రారంభించి మాట్లాడారు. 'ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులో భాగంగా గ్రీన్ ఫార్మాసిటీ వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఇప్పటికే దిగ్గజ ఫార్మాస్యూటికల్ కంపెనీలు అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశాయి. జర్మన్ కంపెనీ మిల్టెనీ బయోటెక్ జీనోమ్ వ్యాలీలో సెల్, జీన్ థెరపీని ప్రారంభించింది. కొత్తగా 4 బహుళ జాతి లైఫ్ సైన్సెస్ కంపెనీలు కూడా తెలంగాణలో అడుగు పెడుతున్నాయి. గడిచిన 25 ఏళ్లలో ఫార్మా, తయారీ, ఐటీ, డిజిటల్ హెల్త్ రంగాల్లో వపర్‌హౌస్‌గా హైదరాబాద్ ప్రసిద్ధి చెందింది. ప్రపంచంలో పేరొందిన అనేక ఫార్మా, హెల్త్‌కేర్, లైఫ్ సైన్స్, బయోటెక్ కంపెనీలు హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్నాయి. పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలపై కృషి చేసే సంస్థలను ప్రోత్సహిస్తూ శాస్త్ర, సాంకేతిక నిపుణులను తయారు చేయడంతో పాటు జీనోమ్ వ్యాలీ ఏర్పాటు చేసుకున్నాం. ఏటా జరిగే బయో ఆసియా సదస్సులు హైదరాబాద్‌ను ప్రపంచ లైఫ్‌సైన్సెస్ రాజధానిగా నిలబెట్టాయి. ఆరోగ్య రక్షణ రంగం భవిష్యత్తును నిర్దేశించటంతో పాటుం ప్రపంచానికి మార్గదర్శనం చేసే కార్యక్రమంగా 'బయో ఆసియా' దేశ విదేశాలను ఆకర్షిస్తోంది..' అని ముఖ్యమంత్రి చెప్పారు.

### ఫ్యూచర్, ఏఐ సిటీల్లో భారీ ప్రాజెక్టులు

'రాబోయే పదేళ్లలో తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తున్నాం. హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియాలో సేవల రంగాన్ని ప్రోత్సహిస్తూ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీలో అనేక భారీ ప్రాజెక్టులు చేపడుతున్నాం. దేశంలోనే ఎక్కువ ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకంతో హైదరాబాద్ ఈవీ రాజధానిగా అవతరించింది. ఆర్టీసీలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశ పెడుతున్నాం. ఔటర్, ట్రిపుల్ ఆర్‌ను రేడియల్ రోడ్లతో అనుసంధానం చేసి ప్రపంచంలోనే అతిపెద్ద మాన్యుఫాక్చరింగ్ హబ్‌గా తీర్చిదిద్దుతాం. 'చైనా ప్లస్ వన్' అవసరాలు తీర్చే కేంద్రంగా అభివృద్ధి చేసి ప్రపంచం నలుమూలల నుంచి పెట్టుబడులు ఆహ్వానిస్తాం. తెలంగాణలో మెగా డ్రైపోర్టును అభివృద్ధి చేసి ఏపీలోని 'సీ పోర్టు'తో రైలు, రోడ్డు మార్గాల ద్వారా అనుసంధానిస్తాం. తెలంగాణను బయో సైన్సెస్, బయోటెక్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో ప్రపంచంలోనే అత్యుత్తమ పర్యావరణ వ్యవస్థకు చిరునామాగా అభివృద్ధి చేస్తాం..' అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో కొత్తగా లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీని



ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. సంబంధిత పరిశ్రమల భాగస్వామ్యంతో సైన్స్ అండ్ టెక్నాలజీలో ప్రపంచ స్థాయి నిపుణులను తయారు చేసేలా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా కోర్సులకు రూపకల్పన చేస్తామని చెప్పారు. 'లైఫ్ సైన్సెస్ రంగంలో రెండు దశాబ్దాల క్రితం మొదలైన తెలంగాణ ప్రస్థానాన్ని విశ్వవ్యాప్తం చేస్తాం. రాబోయే రోజుల్లో జీనోమ్ వ్యాలీని "హార్ట్ ఆఫ్ ది లైఫ్ సైన్సెస్"గా అభివృద్ధి చేస్తాం. రాష్ట్రంలో లైఫ్ సైన్సెస్ రంగం ద్వారా 51 వేల మంది ప్రత్యక్షంగా, 1.5 లక్షల మంది పరోక్షంగా ఉపాధి పొందుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా తయారయ్యే జనరిక్ మందుల్లో 20 శాతం, వాక్సీన్ల ఉత్పత్తిలో 40 శాతం వాటా తెలంగాణ కలిగి ఉంది. 200కు పైగా దేశాలకు ఏటా 5 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయి. ఏఐ, క్వాంటం, రోబోటిక్స్ తదితర నూతన టెక్నాలజీల సాయంతో రోగుల అవసరాలకు అనుగుణంగా, వారికి త్వరగా స్వాంతన చేకూరేలా ఔషధాల సామర్థ్యాన్ని పెంచే పరిశోధనలపై ప్రత్యేకంగా దృష్టి సారించాం. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి వ్యయంతో మౌలిక సదుపాయాల పరంగా హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి నగరంగా తీర్చి దిద్దుతాం. అసోసియేషన్ ఆఫ్ కాంట్రాక్టు రీసెర్చ్, డెవలప్మెంట్ అండ్ మాన్యుఫాక్చరింగ్ ఆర్గనైజేషన్స్ (సీఆర్డీఎంవో) తన ప్రధాన కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తుంది..' అని మంత్రి చెప్పారు. ఆస్ట్రేలియాలోని క్వీన్స్‌లాండ్ గవర్నర్ జానెట్ యంగ్, వివిధ ఫార్మా, లైఫ్ సైన్సెస్ సంస్థల ప్రతినిధులు రాజీవ్‌శెట్టి, డాక్టర్ సాధన జోగ్లేకర్, జీవీ ప్రసాద్, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ తదితరులు ప్రసంగించారు.






## ఏపీలోని నౌకాశ్రయాన్ని కలిపేలా ప్రత్యేక రైలు, రోడ్డు రవాణా మార్గాన్ని ఏర్పాటు చేస్తాం: రేవంత్

తెలిపారు. ఆయా కంపెనీలు ఇక్కడి అనుకూలతలను, ప్రభుత్వ సహకారాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావాలని దిగ్గజ కంపెనీలను కోరుతున్నామని అన్నారు. సులభతర పారిశ్రామిక విధానంతో మద్దతిచ్చేందుకు కట్టుబడి ఉన్నట్లు పేర్కొన్నారు. దేశ విదేశాల నుంచి పెట్టుబడుల ఆకర్షణలో నెంబర్ వన్‌గా ఉన్నామని చెప్పారు. ఇక్కడ అత్యల్ప ద్రవ్యోల్బణం, అత్యధిక ఉద్యోగాల కల్పన ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. దావోస్ వేదికగా రూ.1.8 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించామని అన్నారు. విభిన్న రంగాల్లో 50 వేల ఉద్యోగాలు రానున్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. లైఫ్ సైన్సెస్‌లో గత ఏడాది రూ.40 వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని అన్నారు. 150కి పైగా ప్రాజెక్టుల్లో ఈ పెట్టుబడులు వచ్చాయన్నారు. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ఫార్మా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ఐదు లక్షలకు పైగా కొత్త ఉద్యోగాలను సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. గ్రీన్, ఫార్మా సిటీ వేగంగా అభివృద్ధి చెందుతోందని ఆయన అన్నారు. పెద్ద పెద్ద కంపెనీలు ఎంవోయూలు చేసుకున్నట్లు చెప్పారు. మరో నాలుగు ఎంఎన్‌సీలకు స్వాగతం పలుకుతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. పాతికేళ్లుగా హైదరాబాద్‌కు ఫార్మా, ఐటీ, డిజిటల్, హెల్త్ పవర్ హౌస్‌గా పేరు ఉందని ఆయన అన్నారు. ఏఐ హెల్త్ కేర్ సమ్మిట్‌ను గత ఏడాది విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు.

## గవర్నర్ అంటే అంత లెక్కలేనితనమా?: పవన్‌కల్యాణ్

సమూల మార్పులు తెస్తున్నాం. ప్రభుత్వానికి తన ప్రసంగం ద్వారా దిశానిర్దేశం చేసిన గవర్నర్ గారికి ధన్యవాదాలు. గత వైసీపీ పాలనలో ఎన్ని ఇబ్బందులుపెట్టినా బలంగా నిలబడగలిగామంటే ప్రజలకు మంచి చేయాలన్న బలమైన ఆకాంక్షే కారణం. 2024 ఎన్నికల తర్వాత మొదటి అసెంబ్లీ సమావేశంలోనే వైసీపీ నాయకులకు తగిన గౌరవం ఇవ్వాలని సీఎం గారు అందరికీ చెప్పారు. అదే బాధ్యతతో మేం మెలుగుతున్నాం. భవిష్యత్తులోనూ ఇదే ప్రజాస్వామ్య స్ఫూర్తిని నింపుకుని సభలో హుందాతనం ప్రదర్శిస్తాం. నిన్న సభలో వైసీపీ చేసిన రాద్ధాంతానికి గవర్నర్ గారు ఇబ్బందిపడి ఉంటే ఆయనకు ప్రభుత్వం తరఫున మనస్ఫూర్తిగా క్షమాపణలు చెబుతున్నాను" అని పవన్ పేర్కొన్నారు.

## 'అప్పుడు సీబీఐ దర్యాప్తు అంటూ హూరెత్తించారు.. ఇప్పుడు ఆ ఊసే లేదే'

### ::: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఒక ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి అవగాహన లేకుండా మాట్లాడి ప్రతిష్ట దెబ్బతీస్తున్నారని విమర్శించారు. అధికారంలోకి రాకముందు చాలా అంశాలపై సీబీఐ దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేసిన రేవంత్.. అధికారంలోకి వచ్చాక సీబీఐ డిమాండ్ అనే మాటే ఎత్తడం లేదన్నారు. అధికారంలోకి రాగానే ఆయన వైఖరి మారిందన్నారు కిషన్ రెడ్డి. అప్పుడు సీబీఐ దర్యాప్తు అంటూ హోరెత్తించారు.. ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. 'బీజేపీ నేతలు, బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పనిచేసే సిబ్బంది ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. సినిమా నటులు, జడ్జీలు, మీడియా ప్రముఖుల ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయి. సీబీఐ దర్యాప్తు చేస్తే మేం నిగ్గు తేలుస్తాం. మూసీ ప్రక్షాళనకు మేం ఎక్కడ అడ్డుకుంటున్నాం. మూసీ ప్రక్షాళన కు మేం వ్యతిరేకం కాదురేవంత్ మెట్రో నిర్మాణం చేస్తే మేం ఎందుకు అడ్డుకుంటాం. లేనిపోని ఆరోపణలు చేసి దిగజారి రేవంత్ రెడ్డి విమర్శలు చేస్తున్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం వద్ద మార్కులు వూయించుకోవడానికి కేంద్ర మంత్రులను, మోదీని తిడుతున్నారు. రీజినల్ రింగ్ రోడ్డు ను తెలంగాణకు అదనంగా తెచ్చింది మేమే. రాజకీయాలకు అతీతంగా కృష్ణా జలాల తరలింపును అడ్డుకోవాలి' అని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.


## ఎస్ఎల్‌బీసీ దేశంలోనే అత్యంత క్లిష్టమైన సొరంగం: సహాయక చర్యలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

పాల్గొంటున్నారని తెలిపారు. ఎస్డీఆర్ఎఫ్, హైడ్రా, ఎల్ అండ్ టీ, నవయుగ తదితర సంస్థల నిపుణులు కూడా పనిచేస్తున్నారని వెల్లడించారు. ఈ సంస్థలకు చెందిన నిపుణులు అరవింద్ కుమార్ నేతృత్వంలో పనిచేస్తున్నారని వెల్లడించారు. సొరంగంలో చిక్కుకున్న వారి ప్రాణాలను కాపాడటమే తమ ప్రథమ కర్తవ్యమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గంటకోసారి ఫోన్ చేసి, వివరాలు తెలుసుకుంటున్నారని తెలిపారు.

### బీఆర్ఎస్ హయాంలో జరిగిన ప్రమాదాలపై మేం రాజకీయాలు చేయలేదు

ఎస్ఎల్‌బీసీ సహాయక చర్యలపై వస్తోన్న విమర్శలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తప్పుబట్టారు. సీనియర్ మంత్రులం ఇక్కడే ఉండి పర్యవేక్షిస్తున్నామని ఆయన తెలిపారు. సహాయక చర్యలపై విమర్శలు సరికాదని అన్నారు. తమను విమర్శించే వారు వారి హయాంలో ఏం జరిగిందో ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోవాలని సూచించారు. శ్రీశైలం విద్యుత్ కేంద్రంలో పేలుడు జరిగి ఎనిమిది మంది మృత్యువాత పడ్డారని గుర్తు చేశారు. కాళేశ్వరం సొరంగ ప్రమాదంలో ఏడుగురు మృతి చెందారని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన ప్రమాదాలపై తాము రాజకీయాలు చేయలేదని అన్నారు.

## 'సహాయక చర్యలకు ఆటంకం కలగకూడదనే..'



హైదరాబాద్: శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ (ఎస్ఎల్‌బీసీ) టన్నెల్ ప్రమాద స్థలిని సందర్శించడంపై మాజీ మంత్రి హరీష్ రావు స్పందించారు. ఇప్పటివరకూ తాము అక్కడకు వెళ్లకపోవడానికి సహాయక చర్యలకు ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో మాత్రమేన న్నారు. ఎల్లుండి(గురువారం) ఉదయం ఎస్ఎల్బీసీ టన్నెల్ ను సందర్శిస్తామని ఆయన స్పష్టం చేశారు. తాము అక్కడకు వెళ్లే క్రమంలో పోలీసులు ఎటువంటి ఆటంకం కల్గించకూడదని హరీష్ రావు విజ్ఞప్తి చేశారు. ఎస్ఎల్బీసీ ప్రమాద ఘటనపై జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్. ప్రమాదానికి బాధ్యులైన వారిపై చర్యలు చేపట్టాలన్నారు.



## మదనపల్లె లో ఘనంగా ప్రకృతి వ్యవసాయ సదస్సు

జనసముద్రం న్యూస్ మదనపల్లి , 25 ఫిబ్రవరి 2025:- గ్రామీణ అభివృద్ధి శాఖ, జీవనోపాదుల వనరుల కేంద్రం, మదనపల్లి లో స్ధానిక వ్యసాయ అధికారుల ఆద్వర్యం లో ప్రకృతి వ్యసాయ రైతులు మరియు ప్రకృతి వ్యసాయ ప్రేమికులు కలిసి ప్రకృతి వ్యవసాయ సదస్సు ను పెద్దగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పలువురు ప్రకృతి వ్యసాయ రైతులు, అధికారులు మాట్లాడుతూ నేటి కలిసిథ కాలం లో మానవాలిని కాపాడటం కోసం ప్రతిఒక్కరు ప్రకృతి వ్యసాయం వైపు వెళ్లాలని ప్రజలను కోరారు.



## లయన్స్ క్లబ్ పల్నాడు సేవలు అభినందనీయం : మున్సిపల్ చైర్మన్ పోలూరి

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 25, మాచర్ల, పల్నాడు జిల్లా. లయన్స్ క్లబ్ పల్నాడు సేవలు అభినందనీయమని మాచర్ల మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా మంగళవారం లయన్స్ క్లబ్ పల్నాడు ఆధ్వర్యంలో ఆర్టీసీ వాలంటీర్లకు ఉచితంగా టోపీలు, విజిల్స్, బ్యాడ్జీలు పంపిణీ కార్యక్రమానికి చైర్మన్ పోలూరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభకు డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి పోలూరి నరసింహారావు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ పల్నాడు చేస్తున్న సేవలు ఎనలేనివని అన్నారు. ఉచిత మెడికల్ క్యాంపులు, నిరుపేదలకు సహాయ సహకారాలు అందిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కెపి చంద్రశేఖర్ రెడ్డి, అంక ప్రకాష్, నరసింహారావు, లైన్స్ క్లబ్ పాస్ట్ రీజన్ చైర్మన్లు చుండూరు వెంకటేశ్వర్లు, కుర్రి సాయి మార్కొండ రెడ్డి, ఫాస్ట్ జోన్ చైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు, సభ్యులు అల్లం కోటిరెడ్డి, జెబీవుల్లా, బత్తుల ఏడుకొండలు, డాక్టర్ వీడేల హరీష్, సిహెచ్ వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆలపాటి అంటే అభివృద్ధి ప్రత్యర్థులు ఎవరైనా ప్రగతికే ఓటేద్దాం.. ప్రభుత్వంతో కలిసి నడుద్దాం : కంభంపాటి అనిల్



జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 25. తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి బలపరిచిన గ్రాడ్యుయేట్స్ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి మీ ప్రథమ ప్రాధాన్యత ఓటు “1” అంకె వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి , వాసవి సేవాదళ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు , మాచర్ల టిడిపి యువ నాయకులు కంభంపాటి అనిల్ కుమార్ పట్టభద్రుల ఓటర్లను కోరారు.



## గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న కలెక్టర్

### ఆర్థిక క్రమశిక్షణతో అభ్యున్నతి

### జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,ఫిబ్రవరి 25:

ఆర్థిక క్రమశిక్షణతో అభ్యున్నతి సాధ్యమని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు, మంగళవారం స్థానిక కలెక్టరేట్లో మినీ కన్ఫరెన్స్ హాల్ నందు, డిఐ ఈ పీసీ,స్కిల్ డెవలప్మెంట్,అంశాలపై సమీక్ష అనంతరం ఆర్బీఐ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 24 నుంచి 28వ తేదీ వరకు నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల గోడపత్రాలను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి మంగళవారం ఆవిష్క రించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వారోత్సవాల్లో భాగంగా విద్యాసంస్థలు,మహిళల పని ప్రదే శాల్లో ఆర్థిక అక్షరాస్యతపై వివిధ పోటీలు నిర్వహించి నగదు బహుమతులు అందిస్తామన్నారు.జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రమణ కుమార్,పరిశ్రమ శాఖ జీఎం నాగరాజు,స్కిల్ డెవలప్మెంట్ అధికారి హరి కిరణ్,డిఆర్డిఎపిడి నరసయ్య, పరిశ్రమల శాఖ జోనల్ మేనేజర్ సోనీ సహాని, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మద్దతు తెలపండి : యాగంటి



జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 25, మాచర్ల.

కృష్ణా, గుంటూరు ఉమ్మడి జిల్లాల మద్దతు తెలపాలని పట్టభద్రుల కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మద్దతు తెలపాలని మాచర్ల నియోజకవర్గం మాచర్ల మండలం జమ్మలమడక, లింగాపురం గ్రామాలలో టీచర్స్ ను మరియు గ్రాడ్యుయేషన్స్ ఓటర్స్ ని కలసి మద్దత్తు కోరిన మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు మాట్లాడుతూఉమ్మడి కృష్ణా,గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జమ్మలమడక రావడం జరిగినదని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి అంటే మన కూటమి ప్రభుత్వం వల్లే అవుతుందని, రేపు 27 తేదీన జరగబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేందర్ ప్రసాద్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని యాగంటి అన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో రాష్ట్రం అన్ని రంగాల్లో ఏవిధంగా అభివృద్ధిలా వెనుకబడిందో మనందరం చూసామని, ఉద్యోగాలు లేక యువత భవిష్యత్తుని గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, టీచర్స్ ని బ్రాందీ షాపుల దగ్గర కాపలాగా పెట్టి వారి మనోభావాల్ని కించపరిచిందని, మళ్లీ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలాగా నారా చంద్రబాబునాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని, రేపు జరగబోయే గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేందర్ ప్రసాద్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గత ప్రభుత్వంలో రోడ్ల విషయంలో ఎన్నో బాధలు పడ్డాం. సంపాదించింది మొత్తం రిపేర్లకే అయిపోయేది. ఇప్పుడు చంద్రబాబు వచ్చాక, ఆ బాధలు అన్నీ తప్పాయి. చంద్రబాబు అడ్మినిస్ట్రేషన్ నంబర్ వన్ అని యాగంటి ముక్తకంఠంతో వెల్లడించారు. సీఎం చంద్రబాబు కృషి ఫలించింది. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం కింద ఏపీ మిర్చికి కేంద్రం మద్దతు ప్రకటించింది అని క్వింటా మిర్చికి రూ.11,781 మద్దతు ధరగా నిర్ణయించింది అని మన పల్నాడు మిర్చి రైతు సోదరులకు కూటమి ప్రభుత్వం అందించిన తీపి కబురు అని యాగంటి మల్లిఖార్జునరావు వెల్లడించారు. ప్రతిపక్ష హెూదా ఎవరు ఇస్తారో కూడా తెలియని జగన్ రెడ్డి గారూ అసెంబ్లీలో ప్రతిపక్ష హెూదా కావాలని అడగడం సిగ్గు చేటు అని ప్రజలు కనీసం ప్రతిపక్ష హెూదా కూడా ఇవ్వకపోయినా సిగ్గు, శరం గాలికి వదిలేసి ప్రజలను తన పిచ్చి మాటలు, తిక్క చేష్టలతో తికమక పెడుతున్నాడు ఇది పద్ధతి కాదని రాష్ట్ర ప్రజలు నీకు పులివెందుల ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చారని కాబట్టి నువ్వు నీకు ఇచ్చిన బాధ్యత నిర్వర్తించాలని యాగంటి మల్లికార్జున రావు మీడియా ముందు వెల్లడించారు. పిడిఎఫ్ తరఫున పోటీ చేస్తున్న ఇప్పటి ఎమ్మెల్సీ లక్ష్మణ్ రావు వైసీపీ ప్రభుత్వంలో అప్పటి విద్యాశాఖ కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్ గారు చిన్నచిన్న విషయాలలో కూడా టీచర్స్ ని సస్పెండ్ చేసి ఇబ్బంది పెడుతున్న కూడా లక్ష్మణ్ రావు గత వైసీపీ ప్రభుత్వాన్ని ఒక్క విమర్శించిన దాఖలు లేవని , ఉద్యోగస్తులకు అండగా చిన్న ధర్నా కార్యక్రమం కూడా చేయకపోవడం రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగస్తులకి, టీచర్స్ కి, గ్రాడ్యుయేషన్స్ అందరికీ తెలుసని యాగంటి గారు వెల్లడించారు. కావున నీకు అండగా ఉండే ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి ఓట్లు వేసి గత అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు అధికారం రావడానికి మీరు ఏ విధంగా కృషి చేశారో అదే విధంగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ భారీ మెజార్టీ గెలుపు కి కృషి చేయాలి అని యాగంటి మల్లికార్జున్ రావు ప్రభుత్వ ఉద్యోగులను,టీచర్స్ ని, మరియు గ్రాడ్యుయేషన్స్ ని కోరారు. ఈ కార్యక్రమంలో గొబ్బూరి కోటయ్య , మున్నా నరసింహారావు, గోవిందయ్య, దుర్గెంపూడి పాపిరెడ్డి, అంజిరెడ్డి,గొబ్బూరి సుబ్బయ్య, తిక్కా కొండలు గారు,బొట్టు కోటేశ్వరరావు, గాజుల ఆంజనేయులు , దుబ్బాకుల ప్రసాద్ రావు , కోటేశ్వరరావు,సత్యం,కురకుల శ్రీను , వీర్ల మల్లయ్య, చంద్రయ్య, శ్రీను,రామాంజినేయులు, వీరయ్య , మల్లిఖార్జునరావు,నరసింహారావు, శ్రీనివాసరావు, నాగేశ్వరావు, కృష్ణ మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కోటప్పకొండ భక్తులకు అసౌర్యం కలగకుండా అన్ని రకాల భద్రతా చర్యలు

### కోటప్పకొండకు వెళ్లటానికి, తిరుగు ప్రయాణానికి రెండు మార్గాలు

### భక్తులు పోలీసులు, అధికారుల సూచనలు పాటించాలి : రూరల్ సీఐ బి. సుబ్బానాయుడు



జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 25, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా.

భక్తులు కోటి వేల్పుల అండ కోటప్పకొండ.. కోటొక్క ప్రభలు తెచ్చామయ్యా వచ్చి ఏలుకోవయ్యా త్రికోటేశ్వరయ్యా అని మనసారా కోరుకుని స్వామి దర్శనం సౌకర్యంగా జరిగి సుఖంగా తిరుగుముఖం పట్టాలంటే పోలీసుల సూచనలు పాటించాలని రూరల్ సీఐ బి. సుబ్బానాయుడు చెప్పారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కోటప్పకొండ తిరునాళ్ల సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పోలీసు శాఖ అన్ని రకాల చర్యలు చేపట్టిందని వివరించారు.భక్తులు పోలీసుల సూచనలు పాటించాలి...చిలకలూరిపేట మీదుగా కోటప్పకొండకు చేరుకొనే భక్తుల కోసం ట్రాఫిక్ అవంతరాలు ఏర్పడకుండా మార్గ మధ్యలో ప్రతి చోట పోలీసులు పర్యవేక్షణ కొనసాగుతుందని వెల్లడించారు. తిరునాళ్ళ సందర్భంగా చిలకలూరిపేట ప్రాంతంలో బందోబస్తు నిర్వహించటానికి సుమారు 500 మంది పోలీసు యంత్రాంగం సంసిద్ధంగా ఉందని తెలిపారు. ఇందులో ఇరువురు డిఎస్పీలు, 9 మంది సిఐలు, 18 మంది ఎస్సైలు విధుల్లో ఉంటారని పేర్కొన్నారు.కోటప్పకొండకు వెళ్లటానికి, తిరిగి పట్టణానికి చేరుకోవడానికి వన్వే విధానాన్ని అవలింభిస్తున్నట్లు పేర్కొన్నారు. చిలకలూరిపేట వైపు నుంచి ఆర్టీసీ బస్సుల్లో వెళ్లే భక్తులు పురుషోత్తపట్నం, యడవల్లి, యూటీ జంక్షన్ మీదుగా కోటప్పకొండ ఆర్టీసీ బస్టాండ్కు చేరుకోవాలన్నారు. వీఐపీలు యూటీ వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్లో వాహనాలు నిలుపుకోవాలని సూచించారు. చిలకలూరిపేట నుంచి వచ్చే ట్రాక్టర్లు, ఇతర వాహనాలు పురుషోత్తపట్నం, యడవల్లి, అట్టల ఫ్యాక్టరీ రోడ్డు నుంచి కట్టుబడివారిపాలెం మీదుగా ప్రభల స్టాండ్ వద్దకు చేరుకోవాలన్నారు. తిరుగు ప్రయాణంలో క్రషర్ రోడ్డు మీదుగా యూటీ జంక్షన్ చేరుకొని కమ్మవారిపాలెం మీదుగా 52 ఎకరాల్లో ఉన్న టిడ్కో గృహ సముదాయం మీదుగా చిలకలూరిపేటకు చేరుకోవాలన్నారు. ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా వాహనదారులు పోలీసుల సూచనలు పాటించాలని కోరారు. అప్రమత్తంగా మెలగాలి... తిరునాళ్ల సందర్భంగా భక్తులు అప్రమత్తంగా మెలగాలని సీఐ సుబ్బానాయుడు సూచించారు. పెద్ద ఎత్తున భక్తులు రానున్న నేపథ్యంలో దొంగలు సంచరించే అవకాశం ఉందని, భక్తులు విలువైన వస్తువులను జాగ్రత్త చేసుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల సూచనల మేరకు విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# మడకశిర మరియు కదిరి ప్రాంతాలలో సౌర నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి,జన సముద్రం,ఫిబ్రవరి 25:-

మడకశిర మరియు కదిరి ప్రాంతాలలో సౌర నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోనే మినీ కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతనజిల్లా నైపుణ్యాభివృద్ధ సంస్థ ఆధ్వర్యంలో డిస్టిక్ స్కిల్ కమిటీ మీటింగ్ మరియు 2025 -2026 సంవత్సరానికి సంబంధించి డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ ప్లాన్ పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యువతకు ఉపాధి కల్పించే దిశగా జిల్లా నైపుణ్యాభివృద్ధి సంకల్ప ఫండ్స్,ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్ నైపుణ్య అభివృద్ధి కమిటీ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.కంపెనీ అవసరాలకు అనుగుణంగా యువ నిపుణులను గుర్తించాలి.ఆసక్తి ఉన్న ఇంటి నుండి పని చేసే నిపుణుల కోసం గో ఏపీ సర్వేలో డాట్ చేయవచ్చు.ఇంటి నుండి పని చేయడానికి మహిళా నిపుణులను గుర్తించడానికి కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.నిరుద్యోగ యువతకు నైపుణ్య కేంద్రాల ద్వారా విరివిగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి వారికి ఉపాధి పొందే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.బెల్ కంపెనీ అవసరాలకు అనుగుణంగా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించాలని మడకశిర ప్రాంతంలోని నైపుణ్య అభివృద్ధి అధికారికి ఆదేశించారు.జిల్లాలో డిమాండ్ ఉన్న కోర్సులు గుర్తించాలని అందుకు తగిన విధంగా కార్యాచరణ ప్రణాళికలు అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.స్కిల్ డెవలప్మెంట్ సెంటర్తో జతకట్టడానికి మరియు కంపెనీల అవసరాలకు అనుగుణంగా యువ నిపుణులకు అవసరమైన శిక్షణను అందించడానికి పరిశ్రమలతో చర్చించాలని ఏపీ ఐ ఐసీ జోనల్ మేనేజర్ ను ఆదేశించారు జిల్లాలో పదవ తరగతి,ఇంటర్మీడియట్,డిగ్రీ,డిప్లొమా,ఇంజనీరింగ్ కోర్సులు చేసిన వారిని గుర్తించి వారికి అవసరమైన నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.అంతకు మునుపు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ జిల్లాలో నిర్వహిస్తున్నటువంటి నైపుణ్య కార్యక్రమాల గురించి పిపిటి ప్రెసెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ కి వివరించారు.జిల్లాలో నిర్వహిస్తున్న స్కిల్ హబ్స్ ద్వారా జరిగే కార్యక్రమాలు,స్కిల్ కాలేజీ ద్వారా యువతకు ఇస్తున్న శిక్షణలు,సంకల్ప్ ప్రోగ్రాము ద్వారా నిర్వహించే శిక్షణల గురించి క్లుప్తంగా వివరించారు.ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ఇండస్ట్రీస్,నాగరాజు లీడ్ బ్యాంకు మేనేజర్,రమణ కుమార్ డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ కళ్యాణి,సీడాప్ జేడీఎమ్ సూర్య నారాయణ,డిఆర్డిఏ పిడి నరసయ్య,తదితర కమిటీ సభ్యులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సిబ్బంది పాల్గొన్నారు.

# తెలివిగా నడుచుకోండి ఆర్థిక క్రమశిక్షణ పాటించండి

### శ్రీ సత్య సాయి జిల్లా లీడ్ డిస్టిక్ మేనేజర్ ఏవి రమణ కుమార్





కదిరి,జన సముద్రం న్యూస్,ఫిబ్రవరి 25: మంగళవారం కదిరి జిల్లా పరిషత్ బాలికల పాఠశాల నందు ఎంఈఓ ఓబుల రెడ్డి మరియు చెన్నక్రిష్ణ సహకారంతో అంగనవాడి ఉపాధ్యాయులకు ఆర్థిక అక్షరాస్యతపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సత్యసాయి జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మాట్లాడుతూ వారోత్సవాల్లో భాగంగా విద్యాసంస్థలు,మహిళల పని ప్రదే శాల్లో ఆర్థిక అక్షరాస్యతపై వివిధ పోటీలు నిర్వహించి నగదు బహు మతులు అందిస్తామన్నారు.ఈ సంవత్సరం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ఈ సంవత్సరం పొదుపు చేసే వనిత సాధిస్తుంది ఘనత అనే థీమ్ పై నిర్వహించ బడుతున్నాయి.మనం సంపాదించే డబ్బులు జాగ్రత్తగా ఖర్చు చేసుకోవాలి ప్రతిరోజు వచ్చే ఆదాయము ఖర్చు బుక్కు నందు రాసుకోవాలి అప్పుడే మనం ఎంత ఖర్చు పెడుతున్నామో తెలుస్తుంది.ఎమర్జెన్సీ కోసం పొదుపు చేసుకోవాలి.మంచి క్రెడిట్ స్కోర్ కొనసాగించాలని తెలియజేశారు.సిడిపిఓ రాధిక మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆర్థిక అక్షరాస్యత మీద అవగాహన ఉండాలని తెలియజేశారు.వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన సుజాత , షమీనా,సుజాత వీరికి ఎల్ డి ఎం రమణ,సిడిపిఓ రాధిక , వ్యాసరచన పోటీల ఇంజులేటర్ సునీల్ కుమార్ నగదు బహుమతులు 500,300,200 అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఓబుల్ రెడ్డి ,ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్లు వీర మారుతి , నారాయణ,స్కూల్ ఉపాధ్యాయులు,అంగన్వాడి సూపర్వైజర్లు మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని గెలిపించండి : పిల్లి మాణిక్యాలరావు

ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా 24.02.2025 అనగా మంగళవారం జగ్గయ్యపేట నియోజకవర్గ ఎస్సీ ముఖ్య నాయకులతో లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కి వేసి అఖండమైన మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది.





## ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని గెలిపించండి : కారంపూడి టీడీపీ సీనియర్ నాయకులు

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 25, కారంపూడి, మాచర్ల నియోజకవర్గం, పల్నాడు జిల్లా. ఉమ్మడి కృష్ణా – గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న ప్రముఖ విద్యాసంస్థల అధినేత,విద్యావేత్త,మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశానుసారం, కారంపూడి మండలం, కారంపూడి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ శ్రీ కొంగర లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ దోర్నాల నాగిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కర్ణ అమర సైదారావు, ఉన్నం లక్ష్మీ నారాయణ, వడ్లమూడిహనుమంతరావు,బిజెపి సీనియర్ నాయకులు,శెట్టి హనుమంతరావు, మాచర్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బూసా రామాంజనేయులు, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు తెలగనేని లక్ష్మయ్య,తోట రంగారావు, లింగాల శ్రీనివాసరావు,ఖజ్జం ఆంజనేయులు, పువ్వాడ శ్రీనివాసరావు, చలవాది సాయి ,అందెల సాయి,కిల్లా పెద కోటేశ్వరరావు,అంకిరాజు,పెనుగొండ్ల నాని, పెనుగొండ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## శివుని కృపా కటాక్షం ప్రజలపై ఉండాలి

### - లక్కిరెడ్డి పల్లి మండల ప్రజలకు శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేసిన మండల ఇంచార్జ్ యనమల మదన్ మోహన్



లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 26 ఆ పరమశివుని కృపాకటాక్షం, ఆశీస్సులు ప్రజల పైన ఉండాలని మండల ప్రజలకు టిడిపి నాయకులకు, కార్యకర్తలకు శ్రేయోభి లాషులకు స్నేహితులకు, ఆత్మీయులకు అందరికీ మండల ఇన్చార్జ్ యనమల మదన్మోహన్ శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశాడుఆయన మాట్లాడుతూ శివుడు బోలా శంకరుడు అని ఎవరు ఏమి కోరుకున్నా ఆ వరాలను ఇచ్చే దేవుడని కాబట్టే ఆయనను బోలా శంకరుడు అందరు అని తెలియజేశాడు శివుడు లింగాకారంలో మొదటిసారిగా దర్శనమిచ్చిన రోజు కాబట్టి ఈరోజును శివరాత్రిని సంబోధిస్తారని ఈరోజు స్నానమాచరించి ఎవరైతే ఉపవాసాలు ఉండి ఆ పార్వతీ పరమేశ్వరుని దర్శించుకుని రాత్రికి జాగారం చేసినటువంటి వాళ్లకు పుణ్యం వస్తుందని మనకు పెద్దలు తెలియజేశారు అని చెప్పాడు ఆ శివుని నుంచే మనం యోగా అలవర్చుకున్నామని శివ తత్వాన్ని ఆచరించిన వాళ్లకు ఫలితం ఉంటుందని నిడారంబడైనా మహాదేవుడు ప్రజలందరికీ సుఖసంతోషాలతో పాటు అష్టైశ్వర్యాలు కలగజేయాలని ఆ దేవుని కోరుకుంటున్నాను తెలియజేశాడు



## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్

ధర్మవరం,జన సముద్రం న్యూస్,ఫిబ్రవరి 25:ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల గోడౌన్ ను జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తనిఖీ చేశారు.మంగళవారం ధర్మవరం మార్కెట్ యార్డు నందు ఈవిఎం యంత్రాలు, వివిప్యాట్ లు భద్రపరిచిన గోడౌన్ ను తనిఖీ చేశారు.కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎం గోడౌన్ తనిఖిలో భాగంగా ఈవిఎం గోడౌన్ కు వేసిన భద్రతా సీళ్లు,సిసి కెమెరాలు పనితీరు,అగ్నిమాపక దళ పరికరాలు,మొదలైనవి పరిశీలించారు.అనంతరం సెక్యూరిటీ లాగ్ బుక్ ను పరిశీలించి అందులో సంతకం చేశారు.ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు.వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ తనిఖీ జరిగింది. జిల్లా కలెక్టర్ వెంట ధర్మవరం ఆర్డీవో మహేష్,ధర్మవరం ఎమ్మార్వో ,నటరాజ్,కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి చైతన్య,బీఎస్పీ పార్టీ ప్రతినిధి ఆంజనేయులు, టిడిపి పార్టీ ఫక్రుద్దీన్,బిజెపి పార్టీ ప్రతినిధులు,ఈశ్వర నాయక్,నాగభూషణం, గోవింద్,రాంగోపాల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పిల్లవాడు ఉన్నత శిఖరాలు అధిరోహించేలా తీర్చిదిద్దాలి.

### శిక్షణ లో పాల్గొన్న అంగన్వాడీ కార్యకర్తలు.

జన సముద్రం న్యూస్ ,ఫిబ్రవరి 25,పుల్లల చెరువు .

శిక్షణ లో నేర్చుకున్న అన్ని కృత్యాలను అంగన్వాడీ సెంటర్లలో నిర్వహించి పిల్లలు సమగ్ర అభివృద్ధిని సాధించి,ప్రతి పిల్లవాడు ఉన్నత శిఖరాలు అధిరోహించేలా తీర్చిదిద్దాలని జడ్పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.శ్రీనివాసరెడ్డి అన్నారు.పుల్లల చెరువు జడ్పి ఉన్నత పాఠశాలలో జ్ఞాన జ్యోతి కార్యక్రమంపై ఆరు రోజుల శిక్షణ మంగళవారంతో ముగిసింది.ఆరవ రోజు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మేళా, బాషాభివృద్ధి లో పుట్టినరోజు వేడుకలు,అంగన్వాడీ సెంటర్లలో గ్రాడ్యుయేషన్ డే లను శిక్షణార్థులు ఎంతో చక్కగా చేసివివరించారు.హెచ్ ఎం శ్రీనివాసరెడ్డి పరిశీలించి తగు సూచనలు,సలహాలు అందించారు.. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అందరికి ధన్య వాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్ వైజర్ శివలక్ష్మి మాట్లాడుతూ,,జ్ఞానజ్యోతి 120 రోజుల శిక్షణా కార్యక్రమంలో ఆరు రోజుల కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్నందుకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.మీ సెంటర్లలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ను ఉపయోగించి విద్యార్థులకు చక్కని విద్యను, చక్కని సమగ్రాభివృద్ధి ని సాదించాలని ఆమె తెలిపారు.రీసోర్స్ పర్సన్ డి.బి.కోటేశ్వరరావు మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమానికి అంగన్వాడీ కార్యకర్తలు చక్కగా సహకరించి అన్ని విషయాలు కూలంకషంగా అభ్యసించారన్నారు. రీసోర్స్ పర్సన్



వి.కోటేశ్వరరావు మాట్లాడుతూ,అంగన్వాడీ కార్యకర్తలు చక్కగా సహకరించి,అన్ని అంశాలు చక్కగా నేర్చుకొని టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ను ఎంతో శ్రద్ధతో పిల్లలకు ఆసక్తికరంగా ఆకర్షణీయంగా ఉండేలా తయారు చేసినందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.విద్యార్థులతో చక్కగా ఇలాంటి కృత్యాలను నిర్వహించి వారి సమగ్రాభివృద్ధికి పాటుపడాలని ఆయన కోరారు.

## జాతరకు ముస్తాబవుతున్న అనంతపురం గంగమ్మ తల్లి దేవస్థానం భక్తాదులకు అన్ని సౌకర్యాలను దేవదాయ శాఖ నుంచి కల్పిస్తాం కార్యనిర్వహణ అధికారి కే శ్రీనివాసులు



లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 26 లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామంలో వెల సిన భక్తుల కోరికలను తీర్చే కొంగుబంగారం ఆ గంగమ్మ తల్లి జాతర మార్చి ఒకటి రెండు తేదీల్లో జరుగుతుంది అందువలన దేవస్థానం,పరిసర ప్రాంతాలు తయారవు తున్నాయి జాతర దగ్గర పడుతూ ఉండడం కొద్దీ పనులన్నీ దాదాపుగా పూర్తయినాయి ఆలయ ప్రధాన కార్యనిర్వహణ అధికారి కే శ్రీనివాసులు మాట్లాడుతూ జాతరకు వచ్చేటటువంటి అమ్మవారి భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు, అన్ని శాఖల అధికారుల సహకారంతో ఏర్పరుస్తున్నామని తెలియజేశాడు, జాతరకు వచ్చే మార్గాలు, మరమ్మత్తులు జరుగుతున్నాయని ఇప్పటికే మరుగుదొడ్లు ఏర్పాటు జరిగిందని, ఆవరణంలో ఉన్న పిచ్చి మొక్కలు ఇప్పటికే తొలగించి చదును చేశామని సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పరుస్తున్నామని, అమ్మగారి ఊరేగింపులో ఎటువంటి ఆటంకం లేకుండా రోడ్లు విస్తారంగా ఉంటాయని తెలియజేశాడు

## జాతర ఏర్పాట్లను పరిశీలించడానికి వస్తున్న మంత్రి మండిపల్లి



లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 26 మార్చి ఒకటి రెండు తేదీల్లో జరిగే గంగమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించడానికి వస్తున్న రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. జాతర ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయిన సందర్భంగా మంత్రి బుధవారం 10 గంటలకు అన్ని శాఖల అధికారులతో, సమావేశాన్ని నిర్వహిస్తాడని ఆలయ ప్రధాన కార్యనిర్వాహణాధికారి కే శ్రీనివాసులు తెలియజేశాడు



## ఘనంగా ఉన్నతపాఠశాల వార్షికోత్సవం

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 25 ( ప్యాపిలి )ప్యాపలి మండలం హుసేనాపురం గ్రామం నందలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అన్వర్ బాషా అధ్యక్షతన పాఠశాల వార్షికోత్సవం మరియు పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించబడినది. ఈ కార్యక్రమము నందు ప్రధానోపాధ్యాయులు మరియు తెలుగు పండితులు సర్వజ్ఞమూర్తి పదవ తరగతి పరీక్షలు రాయబోవు విద్యార్థులకు తగు సూచనలు సలహాలు చేసిరి. తరువాత పాఠశాల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడినవి. అదే స్కూల్లో పనిచేస్తున్న టీచర్ గోపాల్, టీచర్ దివాకర్, వారి ఇరువురు ఇదే స్కూల్లో పనిచేస్తున్నందుకు గర్వంగా ఉందని చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమం నందు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రవికుమార్, రమేష్ మరియు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల బృందం సమన్వయంతో జయప్రదం గావించిరి.



## క్యాట్ లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రభంజనం

రాయచోటి ఫిబ్రవరి,25 (జనసముద్రం న్యూస్)

స్థానిక కడపరోడ్డులోని శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ బోర్డింగ్ స్కూల్ (సి.బి.ఎస్.సి) విద్యార్థులు కాట్ ఒలంపియాడ్ వెలువరించిన లెవల్ –2 ఫలితాల్లో 15 మంది నగదు పురస్కారాలు 62 మంది మెడల్స్ 152 మంది మెరిట్ సర్టి ఫికెట్ లు సాధించారు.ఇంతటి విశేష ఫలితాలను సాధించినం దుకు కడప డివిజన్ ఎ.జి.ఎమ్ డి. రమణయ్య విద్యార్థులను అభినం దించారు.దేశవ్యాప్తంగా క్యాట్ ఒలం పియాడ్ సంస్థ గత ఏడాది డిసెంబర్ 8 న హైస్కూల్ ల్ విద్యా ర్థులకు నిర్వ హించిన మ్యాథ్స్, ఫిజిక్స్,కెమిస్ట్రీ ఒలింపియాడ్ విభాగాల్లో విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ఉత్తమ బహుమ తులను కైవశం చేసుకోవడం అభి నందనీయమని ప్రాంతీయ సంచా లకులు పి.మహ బూబ్ బాషా అన్నారు.ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో విజేతలకు వారి తల్లిదండ్రుల చేతు లమీదుగా బహుమతులను ప్రదా నం చేశారు.శ్రీ చైతన్య మేనేజ్మెంట్ పొందుపరచిన అకాడమిక్ ప్లాన్ తోబాటు ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ చూపడంవల్ల పోటీపరీక్ష ఏదై నప్పటికీ ఉత్తమ ఫలితాలను తమ విద్యార్థులే సొంతం చేసుకోగలుగు తున్నామని వారన్నారు.ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ కళాభారతి కోఆ ర్డినేటర్ కుటుంబరావు వైస్ ప్రిన్సి పాల్ జీవానందం డీన్ శివప్రసాద్ ఇన్చార్జి నరసింహులు రెడ్డి ప్రసాద్ పాల్గొన్నారు.

## శివరాత్రి సందర్భంగా హసనాపురం శివాలయంలో శివపార్వతుల శాంతి కళ్యాణం



రామాపురం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 26

రామాపురం మండలం హసనాపురం గ్రామంలో వెలసిన ప్రఖ్యాత గంగాభవాని మూల స్థానికేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని శివపార్వతుల శాంతి కళ్యాణం జరుగును అని దేవాలయ కమిటీ తెలియజేసింది 6 గంటలకు మహా వ్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం 7 నుంచి 10 గంటల మధ్యలో ప్రతి 20 నిమిషాలకు ఒకసారి అభిషేకం జరుగుతుందని 10 గంటల తర్వాత శివపార్వతుల కళ్యాణం, మధ్యాహ్నం మూడు గంటలకు ఏకాదశ రుద్ర హోమం రాత్రి 7 గంటలకు పూర్ణాహుతి, రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలంలో మూలవిరాటుకు పూజలు జరుగుతాయని కమిటీ తెలియజేసింది వేదమంత్ర ముద్దుబిడ్డ అయినా విష్ణుభట్ల లక్ష్మీపతి సోమయాజులు ఆధ్వర్యంలో అనేకమంది వేద పండితులచే ఈ మహోత్సవం నిర్వహించబడుతుంది హోమంలో ఎవరైనా పాల్గొనదలచిన వారు ముందుగానే దేవాలయ అకౌంట్ లోకి 2000 రూపాయలు జమ చేసి పాల్గొనవచ్చని తెలియజేశారు

## 26,27 తేదీలలో వెల్దుర్తి లో 144 సెక్షన్ అమలు : ఎస్ఐ సమందర్ వలి



జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 25, వెల్దుర్తి.

ది : 26-02-2025 వ తేదీ నుండి 27-02-2025 వ తేదీ వరకు అనగా బుధవారం, గురువారం రెండు రోజులు పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని వెల్దుర్తి మండలంలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున వెల్దుర్తి మండల ప్రజలందరూ గుంపులు గుంపులుగా ఉండవద్దని వెల్దుర్తి ఎస్ ఐ సమందర్ వలి ఒక ప్రకటనలో తెలియజేశారు.



## నియోజకవర్గ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 25, వెల్దుర్తి, మాచర్ల.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి మహాశివరాత్రి సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాశివరాత్రి పర్వదినాన ఆ శివయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈరోజు ఏదోఒక శైవ క్షేత్రమును దర్శించుకుంటే ఎంతో పుణ్యం కలుగుతుందని ఎమ్మెల్యే జూలకంటి అన్నారు.





## శైవ క్షేత్రం లో ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 25,పల్నాడు జిల్లా, రెంటచింతల మండలం.

పల్నాడు జిల్లా రెంటచింతల మండలం మాచర్ల నియోజకవర్గంలోని ప్రముఖ శైవక్షేత్రం సత్రశాల శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పలుమార్లు సమీక్ష సమావేశాలు నిర్వహించి ఏర్పాట్లను పర్యవేక్షించడం జరిగిందని వెల్దుర్తి మండల యూనిట్ ఇంచార్జ్ రొండి ఆంజనేయులు తెలియజేశారు.

# ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు ఓటు వేసి గెలిపించండి : కె.దుర్గారావు

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 25, మాచర్ల.



ఈనెల 27వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి బలపరిచిన గుంటూరు – కృష్ణా జిల్లాల పట్టభద్రుల అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి ప్రథమ ప్రాధాన్యత ఓటు "1" అంకె వేసి గెలిపించాలని మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమర దుర్గారావు కోరారు.



## పరమేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

## - మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడి

రాయచోటి ఫిబ్రవరి 25(జనసముద్రం న్యూస్) పరమేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. శివం అంటే చైతన్యమని, శివుడి నుంచే యోగ సంప్రదాయం వచ్చిందని తరతరాల విస్వాశమని ఆయన గుర్తు చేశారు. శివుడు లింగాకారంలో ఉద్భవించిన రోజు శివరాత్రి అని తెలిపారు. శివతత్వం అనుసరణీయ మన్నారు. అభిషేకప్రియుడైన శివుడు ఆది దేవుడని, కోరిన వరాలిచ్చే బోళాశంకరుడన్నారు. నియోజక వర్గమంతా భక్తుల హర హర మహాదేవ ఘోషలతో మారుమ్రోగాలని ఆయన ఆకాంక్షించారు. శివరాత్రి ఉపవాస పూజలను భక్తి ప్రవత్తులుతో నిర్వహిస్తున్న భక్తులుకు, ప్రజలకు భోళా శంకరుని ఆశీస్సులుఎల్లవేళలా ఉండాలని, ప్రజలకు సుఖ సంతోషాలును, భోగ భోగ్యాలను, శాంతిని ప్రసాదించాలని ప్రార్థిస్తూ ఈ సందర్భంగా నియోజక వర్గ ప్రజలకు శ్రీకాంత్ రెడ్డి మహాశివరాత్రి శు భాకాంక్షలు తెలిపారు.

## ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు ఓటు వేసి గెలిపించండి : కె.అనిల్

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 25, కారంపూడి.



టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు ఈ నెల 27వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటు" 1" అంకె ను వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కారంపూడి పట్టణ టిడిపి యువ నాయకులు కటికల అనిల్ గ్రాడ్యుయేట్ ఓటర్లను కోరారు.

## ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు ఓటు వేసి గెలిపించాలి : కె.బాలకృష్ణ



జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 25, కారంపూడి. టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు ఈ నెల 27వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటు" 1" అంకె ను వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కారంపూడి పట్టణ టిడిపి అధ్యక్షులు కటికల బాలకృష్ణ గ్రాడ్యుయేట్ ఓటర్లను కోరారు.

## ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని గెలిపించండి : మంజుల బ్రదర్స్





జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 25, మాచర్ల.

కృష్ణా – గుంటూరు జిల్లాల టీడీపీ,జనసేన, బీజేపీ పార్టీలు బలపరిచిన ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు ఈ నెల 27వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించవలసిందిగా మాచర్ల పట్టణానికి చెందిన మంజుల బ్రదర్స్ గ్రాడ్యుయేట్లను కోరుచున్నారు.



## ప్రతి రైతుకు విశిష్ట సంఖ్య తప్పనిసరి.

జన సముద్రం న్యూస్ ,ఫిబ్రవరి 25,పుల్లల చెరువు .ప్రతి రైతుకు విశిష్ట సంఖ్య తప్పని సరి అని మండల వ్యవసాయాధికారిని పి.నిర్మలాదేవి తెలిపారు.మండలంలోని రాచకొండ ,నరాజాముల తండాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన గ్రామసభలో ఏవో నిర్మలాదేవి మాట్లాడుతూ, ప్రతి రైతు తన భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.పీఎం కిసాన్,అన్నదాత సుఖీ భావ,పంట నష్టపరిహారం,క్రాప్ ఇన్సూరెన్స్ వంటి అనేక పథకాలు విశిష్ట సంఖ్య వలనే రైతులకు వర్తిస్తాయని ఆమె తెలిపారు.అనంతరం గ్రామాలలో ర్యాలీ నిర్వహించా రు.ఈ కార్యక్రమంలో ఎంఐఏవో ఎం.రామయ్య,విఏఎలు హనుమా నాయక్,ప్రశాంత్ నాయక్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి,బిఆర్ఎస్ లోపాయికరి ఒప్పందం.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

## పట్టభద్రులకు విజ్ఞప్తి చేసిన సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

జనసముద్రం న్యూస్ , ఫిబ్రవరి 26,చిగురుమామిడి:

బిజెపి పార్టీ,బీఆర్ఎస్ పార్టీ లోపాయికారి ఒప్పందం కుదుర్చుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయకుండా బిఆర్ఎస్ పార్టీ ఉందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ఆరోపించారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని సిపిఐ భవనంలో మీడియా సమావేశంలో చాడ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి 14 మంది ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ,కెసిఆర్,కేటీఆర్ హరీష్ రావు,కవిత లాంటి ముఖ్య నాయకులు ఉన్నప్పటికీ ఎందుకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని చాడ ప్రశ్నించారు.బిజెపి పార్టీ మతోన్మాద పార్టీ అని, కేంద్రంలో రెండవసారి అధికారంలో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు.రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఏమి చేయలేదని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన ఒక్కొక్కటిగా ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజా పాలనను కొనసాగిస్తుందని చాడా హర్షం వ్యక్తం చేశారు.ఉమ్మడి మెదక్,నిజామాబాద్,ఆదిలాబాద్ కరీంనగర్ జిల్లాలోని పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటి చేస్తున్నా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ ఫోర్స్ నరేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, నరేందర్ రెడ్డికి సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు చాడ వెంకటరెడ్డి తెలిపారు. సుధీర్ఘ కాలంగా అల్ ఫోర్స్ స్కూల్,కాలేజీలు




ఏర్పాటు చేసి లక్షలాది మంది విద్యార్థినీ విద్యార్థులను తీర్చిదిద్దిన వుట్కూరి నరేందర్ రెడ్డికి మెదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రభుత్వ,ప్రయివేట్ ఉద్యోగులను,నిరుద్యోగులను కోరారు.ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డికి మెదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని చాడ వెంకటరెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి నాగేలీ లక్ష్మారెడ్డి,మాజీ జెడ్పిటిసి అందే స్వామి,బోయిని అశోక్, అందే చిన్నస్వామి సింగిల్ విండో డైరెక్టర్ ముద్రకోల రాజయ్య,తేరాల సత్యనారాయణ,ఇల్లందుల రాజయ్య,వల్లేపు జంపయ్య,తదితరులు పాల్గొన్నారు.



## నేడే చింతపల్లి దొడ్డ మల్లేశ్వర స్వామి తిరునాళ్ళ మహెూత్సవం కార్యక్రమం

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 25, కారంపూడి.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలం చింతపల్లి గ్రామంలోని శ్రీ భ్రమరాంబ సమేత దొడ్డమల్లేశ్వర స్వామి దేవస్థానం నందు నేడు (బుధవారం ) మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. అనంతరం దేవాలయంలో పత్రి.సురేష్ అయ్యగారి చే.. ఉదయం నుండే ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హెూమలు నిర్వహించినున్నట్లు గ్రామ ప్రజలు తెలిపారు. ఉదయం 11 గంటల నుండి రాత్రి 10గం.ల వరకు భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం సాయంత్రం గ్రామంలో.. తెనాలి వారిచే భరతనాట్యం, వందేమాతరం శ్రీనివాస్ సంగీత సారధ్యంలో మ్యూజికల్ నైట్, జబర్దస్త్ వారిచే.. ఆనందపరిచే కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలంలోని భక్త ప్రజలందరూ చింతపల్లి గ్రామంలో జరుగు మహాశివరాత్రి వేడుకలో పాల్గొని స్వామి వారి అనుగ్రహాలు పొంది.. తీర్థ ప్రసాదాలు స్వీకరించాల్సిందిగా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## మహిళ ఏఆర్ కానిస్టేబుల్ ఆత్మహత్య

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి. 25)

జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని విద్యానగర్లో అద్దెకు ఉంటున్న ఏఆర్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న అనూష అనే యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం రోజున చోటుచేసుకుంది.సిద్దిపేట జిల్లా కోహెడ మండలం వరూకొలు గ్రామానికి చెందిన అనూష 2020లో ఏఆర్ కానిస్టేబుల్ కు ఎంపికై యాదాద్రి జిల్లాలోని హెడ్ క్వార్టర్ లో విధులు నిర్వహిస్తుంది.డెడ్ బాడీని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు.మరణానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులుగాపవన్ కుమార్

పుట్టపర్తి, జన సముద్రం న్యూస్, ఫిబ్రవరి 25:-

ఈనెల 24,25 తేదీలలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ శ్రీ సత్య సాయి 6వ జిల్లా మహాసభలు పెనుకొండ పట్టణంలో ఘనంగా జరిగాయి.ఈ రెండు రోజులు పాటు జరిగిన మహాసభలకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్ మాజీ విద్యార్థి సంఘం నాయకులు ఈఎస్ వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ మహాసభలలో రానున్న రోజుల్లో విద్యా రంగంలో వస్తున్న మార్పులు విద్యార్థుల సమస్యలపై ఎలాంటి కార్యాచరణ తీసుకోవాలని అంశాలపై నాయకులు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఎస్ఎఫ్ఐ శ్రీ సత్య జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది జిల్లా ఉపాధ్యక్షుడిగా పవన్ కుమార్ ని రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థుల కోసం అనేక పోరాటాలు చేయడం వల్ల ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకత్వం గుర్తించి నన్ను రెండోసారి జిల్లా కార్యదర్శిగా ఎన్నిక చేయడం జరిగింది.స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం నినాదంతో ఎస్ఎఫ్ఐ జిల్లా నిర్మాణం చేపడుతూ ఎక్కడ విద్యార్థులకు సమస్యలు వచ్చినా తాను ముందు ఉంటానని తెలియజేస్తూ ఈ ఎన్నికలకు సహకరించిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకత్వానికి మాజీ నాయకులు ఈఎస్ వెంకటేష్ గారికి ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులకు విద్యార్థులకు విప్లవ అభివందనాలు తెలియజేయడం జరిగింది.



## ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిటి ఉపాధ్యాయుల ఏర్పాటు చేయాలి..

## ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన మాజీ ఎంపీపీ నరాల నిర్మల

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి భువనగిరి మండలంలోని బస్వాపురం గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ను సందర్శించిన భువనగిరి మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షురాలు నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్. భువనగిరి మండలం లో అత్యధికంగా విద్యార్థులు ఉన్న బస్వాపురం గ్రామ హైస్కూల్లో వ్యాయామ ఉపాధ్యాయుడు లేనందున విద్యార్థులు క్రీడలకు ప్రోత్సాహం లేక శరీర ఫిట్నెస్ మరియు చదువులో వెనుకబడటం వలన విద్యార్థులు విద్యలో వెనుక పడుతున్నందున ప్రధానోపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయుడు కావాలని మాజీ ఎంపీపీ కి విన్నవించినందున భువనగిరి మాజీ ఎంపీపీ భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో బస్వాపురం జిల్లా పరిషత్ హై స్కూల్ కు డిప్యూటేషన్ పై పి ఈ టి వచ్చినందున మాజీ ఎంపీపీ పిఈటి గారిని సత్కరించి విద్యార్థిని విద్యార్థులకు మంచి క్రీడాకారులుగా ప్రోత్సహించి ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని కోరారు. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు సరియైన నాణ్యమైన భోజనం పౌష్టికాహారం అందిస్తున్నారా లేదని భోజనం చేసి చూశారు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు మార్చి నెలలో జరిగే పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సమయంలో అదనపు క్లాస్ తీసుకొని విద్యార్థులను ప్రోత్సహించి మంచి ఉతీర్ణత సాధించాలని కోరారు.



## రంజాన్ మాసంలో సౌకర్యాల చేపట్టాలి.

కొడంగల్ మండల్ ఫిబ్రవరి 25 జనసముద్రం న్యూస్.

మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్ ని వినతి పత్రం అందజేశారు. రంజాన్ మాసంలో సౌకర్యాల గురించి. మాజీ ఉప సర్పంచ్ ఎస్ఎం.గౌసన్ మైనారిటీ నాయకులు రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని కొడంగల్ మున్సిపాలిటీలో పూర్తి స్థాయి మౌలిక వసతులు కల్పించాలి. పట్టణంలోని అన్నీ మస్జీద్ల దగ్గర అవసరమైన సౌకర్యాలు కల్పించాలి. ప్రార్థన సమ యాల్లో విద్యుత్, తాగునీటి సరఫరా సకాలంలో చేపట్టాలి. మస్జీద్లల దగ్గర పారిశుధ్య పనులు, తాగునీటి సౌకర్యం కల్పించాలి. నమాజుకు వెళ్లే ముస్లిం సోదరులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రార్థన.



## బిజెపి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలి

జన సముద్రం న్యూస్ జైపూర్ ఫిబ్రవరి 25: ఈనెల 27వ తేదీన జరగబోయే పట్టభద్రుల, ఉపాధ్యాయ, ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని జైపూర్ మండల కేంద్రంలో బిజెపి నాయకులు నిర్వహించారు, ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంచిర్యాల జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఓటు వేసి గెలిపించగలరని రాష్ట్రంలో ని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసే సత్తా భారతీయ జనతా పార్టీకి ఉందని పట్టభద్రుల ఉపాధ్యాయుల కు అండగా ఉంటుందన్నారు, జైపూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు దూట రాజ్ కుమార్ మాట్లాడుతూ పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించగలరని జైపూర్ మండల కేంద్రంలో ని ఉపాధ్యాయులను, పట్టభద్రులను కోరడం జరిగిందన్నారు, ప్రచార కార్యక్రమంలో జైపూర్ మండల భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సిఐఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసిన మొబైల్ ఫోన్లను భాధితులకు అందజేసినజిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్







జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 25 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం సిఇఐఆర్ పోర్టల్ ద్వారా భాధితుల మొబైల్ ఫోన్లను రికవరీ చేసిన పోలీస్ అధికారులు,సిబ్బందిని ప్రశంసించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న భాదితులకు సిఇఐ ఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి తిరిగి వారికి అందజేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలియజేసారు.జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సిఇఐ ఆర్ పోర్టల్ ద్వారా అందుకున్న ఫిర్యాదులతో బాధితులు కోల్పోయిన మొబైల్ ఫోన్లను కనిపెట్టడం జరిగితుందన్నారు.గత రెండు నెలల వ్యవధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న 170 మంది భాధితులకు ఈ రోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలో తిరిగి వారి ఫోన్లను అప్పగించడం జరిగింది.మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు వెంటనే సిఇ ఐఆర్. పోర్టల్ లో ఆన్లైన్ ద్వారా అడిగిన అన్ని రకాల వివరాలను కచ్చితంగా నమోదు చేసుకుంటే సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి తిరిగి వారి మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి కనిపెట్టడం జరుగుతుందని తెలియజేశారు. కావున ఎవరైనా తమ మొబైల్ దొంగిలించబడినా,పోగొట్టుకున్నా వెంటనే సిఇఐ ఆర్.పోర్టల్ ద్వారా తిరిగి వారి మొబైల్ ఫోన్లను పొందవచ్చునని తెలిపారు.పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న తమ మొబైల్ ఫోన్ వివరాలను పొందుపరిచి ఫిర్యాదు చేయగలిగితే అట్టి ఫోన్లను సులభంగా కనిపెట్టవచ్చని ఈ సందర్భంగా ఎస్పీ గారు తెలిపారు.పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను అవతల వ్యక్తి వినియోగించాలని ప్రయత్నించినప్పుడు మాత్రమే అట్టి మొబైల్ ను ట్రేస్ చేయగలమని అన్నారు.ఈ సందర్భంగా బాధితుల మొబైల్ ఫోన్లను కనిపెట్టి వారికి అందజేయడంలో కృషి చేసిన జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని ఎస్పీ గారు అభినందించారు.అనంతరం వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,ఐటి సెల్ ఇంచార్జి సీఐ నాగరాజు రెడ్డి మరియు ఐటి సెల్ సభ్యులు విజయ్,నవీన్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# 40 గ్రామాలకు ఈ దారే దిక్కు..

## వరుస ప్రమాదాలకు కేంద్రంగా మారుతున్న రోడ్డు..

## పట్టించుకోని పాలకులు, అధికారులు...

## సిపిఐ యం ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ..






జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 25మహబూబాబాద్ బయ్యారం మండలం చొక్ల తండా నుండి వెంకట్రాంపురం మీదుగా బయ్యారం మండల కేంద్రానికి. మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి వెళ్లే బీటీ రోడ్డు నిర్మాణ పనులను తక్షణమేచేపట్టాలని డిమాండ్ చేస్తూ. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ మహబూబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య. అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందిగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బిటి రోడ్డు మంజూరై. పనులు ప్రారంభించి సుమారుగా ఐదు నెలలు కావస్తున్నది నేటి వరకు రోడ్డుకు ఇరువైపుల మట్టి పనులు అరకొరగా చేసి. రోల్ రింగ్ పనులు కూడా చేయకుండానే రోడ్డుపై ఉన్న బీటీని తొలగించి నందున రోడ్డుపై దొడ్డు కంకర ఉండడం వలన ప్రజలు వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు.అత్యవసర పరిస్థితి ఏర్పడితే పగలే వెళ్లలే పరిస్థితి లేదు రాత్రిపూట అసలు వెళ్లే పరిస్థితి లేదని ప్రస్తుతం ఉన్న బిటి రోడ్డును తొలగించి రెండు నెలలు కావస్తుంది నేటికీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టకపోవడం వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. సదర్ కాంట్రాక్టర్ మాత్రం సాకులు చెబుతూఏమి పట్టి పట్టనట్టు వ్యవహరిస్తున్నాడని మండిపడ్డారు.ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడ్డ ప్రజా ప్రతినిధులు. అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ చోద్యం చూస్తున్నారని వారు అన్నారు. రోడ్డు అధ్వానంగా ఉండడం వలన గౌరిమల్ల. గౌరారం.లక్ష్మీ నరసింహ పురం. బాలాజీ పేట. బాల్య తండా. వెంకటరాంపురం గ్రామపంచాయతీల ప్రజలు వాహనదారులు. బయ్యారం మండల కేంద్రానికి మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి నిత్యం అనేక పనుల మీద వెళ్తుంటారు. వాహనదారులకు. బాటసారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని యాక్సిడెంట్లు కూడా జరుగుచున్నవని ఆవేదన వ్యక్తం చేశారు.కావున ప్రభుత్వ అధికారులు జోక్యం చేసుకొని వెంటనే బీటీ రోడ్డు పనులను ప్రారంభించి పూర్తి చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నాం. జాప్యం చేయడం వలన యాక్సిడెంట్లు జరిగే ప్రమాదం ఉన్నది. దీనికి ప్రభుత్వ అధికారులు .కాంట్రాక్టర్లే బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఎం యాకన్న. తుడు వీరభద్రం. ఎన్ రాకేష్ డివిజన్ నాయకులు రామగిరి బిక్షం.రామచంద్ర మురళి ఏపూరి వీరభద్రం.బొల్లం సోమక్క. గుడిబోయిన రమేష్ గుగులోత్ భద్ర. టి హుస్సేన్. చందు శోభన్. గోగుల సాయి అజ్మీర రాజు.రాము.ఎల్ హర్సింగ్. కొత్త సికేస్. గుగ్గులోతు రామారావుతదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లింగ బసవేశ్వర స్వామిని దర్శించుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల





యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.25) జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం పడమటి సోమవారం గ్రామంలోని శ్రీ లింగ బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రోజున బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం శ్రీ లింగ బసవేశ్వర స్వామి దర్శనం చేసుకుంటాం,గత 12 సంవత్సరాల క్రితం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో 27 లక్షల రూపాయలు ఈ యొక్క ఆలయానికి తీసుకురావడం జరిగింది.ఇంత పెద్ద గుడి గ్రామస్తుల సహకారంతో ఇక్కడున్న పెద్దలంతా సహకారంతో ఇంత పెద్ద గుడిని డెవలప్ చేసినందుకు అందరికీ ధన్యవాదాలు తెలియడం జరిగింది.ఆలయ అర్చకులు స్వామివారికి అభిషేకం హోమం నిర్వహించారు.వారివెంట ఆలయ కమిటీ దేవాలయ చైర్మన్ సంధిగారి బస్వయ్య మరియు ధర్మకర్తలు ఆలేటి బలరాం రావు,ఆల్వ గోపాల్ రెడ్డి,వంటల శ్రీశైలం యాదవ్,నడికుడి వెంకటేష్,కొమ్మగోని భాస్కర్ గౌడ్,గోరుకంటి సుజాత,కొలను దేవేందర్ రెడ్డి,పంజాల రామాంజనేయులు గౌడ్,పంజాల సురేష్ గౌడ్,యాదగిరిగుట్ట మాజీ ధర్మకర్త గుంటిమీది బాగ్యమ్మ దయాకర్,జిల్లా బిఆర్ఎస్ నాయకులు కుతాడి సురేష్,ఆల్వా లింగారెడ్డి,ఆల్వా బల్వంత్ రెడ్డి,వల్లపు విజయ్,మోతే మనోహర్,నాగారం నరేష్ ఉన్నారు.

# ఎన్నికల ముందు (ఎల్ఆర్ఎస్) ఫ్రీగా

# ఇస్తామని కాంగ్రెస్ మాట తప్పి ప్రజలను మోసం చేస్తుంది

## -బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.25)

జనసముద్రం న్యూస్ భువనగిరి:-ఎన్నికలకు ముందు ఫ్రీ గా ఎల్ఆర్ఎస్ చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే మాటతప్పి,తెలంగాణ ప్రజలను మోసం చేశారని బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ పై రేవంత్ రెడ్డి అప్పుడో మాట ఇప్పుడో మాట మాట్లాడుతున్నారని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉచితంగా (ఎల్ఆర్ఎస్) చేస్తామని ప్రకటించి,ఇప్పుడు ప్రజలను మోసం చేసి మార్చి 31వ తేదీలోపు కడితే 25 శాతం రాయితీ ఇస్తాననడం మాట తప్పటమే అన్నారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆనాటి ప్రభుత్వాన్ని ఎల్ఆర్ఎస్ అనేక రకాలుగా విమర్శించిన నేటి మంత్రులు కేసులు కూడ వేశారని,మరి నేడు ఇచ్చిన మాట తప్పి అధికారంలోకి రాగానే ఒక మాట మాట్లాడుతున్నారని విమర్శించారు.రోజు కూలీ చేసే ప్రజలు,మధ్యతరగతి వాళ్ళు రూపాయి రూపాయి కూడబెట్టి కొన్న స్థలాలపై ప్రభుత్వాలు ఆదాయాలు సమకూర్చుకోవడం సిగ్గుచేటు అని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అని చెప్పుకుంటూ ఇలాంటి నిర్ణయాల వలన సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందన్నారు.ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలని,లేని పక్షంలో ప్రజల చేతిలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని అన్నారు.వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు ఉచితంగా (ఎల్ఆర్ఎస్) చేయాలని



బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ డిమాండ్




# గిరిజన అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో గిర్దావర్లకు సన్మానం.

జన సముద్రం న్యూస్, పినపాక, ఫిబ్రవరి 25.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల%శీ% లోని తాసిల్దార్ కార్యాలయంలో గిరిధావర్-1 గా బాధ్యతలు చేపట్టిన గణపతిని జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గిర్దావర్లు రమేష్, గణపతి లను సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే అధికారులు మండలంలో విధులు నిర్వహించడం తమకు ఎంతో సంతోషదాయకమని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొగ్గల రామకృష్ణ,పినపాక మండల అధ్యక్షులు కొమరం శీను అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కుర్సం సారయ్య , సంఘ నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

## -బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు యశిల్ గౌడ్



యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.25)

జనసముద్రం న్యూస్ భువనగిరి:-స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు జె వై జి ఫౌండేషన్ చైర్మన్ జడల యశిల్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం రోజున ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెర వేర్చడంలో విఫల మైందని,అమలు చేసిన హామీలను కూడా అసంపూర్తిగా మిగిలిపోయినాయని విమర్శించారు.కేవలం 12నెలల్లోనే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆరోపించారు.సంవత్సరం కాలంగా గ్రామాలలో ప్రజాప్రతినిధులు లేక గ్రామ పంచాయతీలకు కేంద్రం నుంచి వచ్చే నిధులు రాక పారిశుద్ధ్య నిర్వహణకు గ్రామపంచాయతీ సిబ్బంది జీతభత్యాలకు సమయానికి రాక కార్మికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని యశిల్ గౌడ్ చెప్పారు.తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని కోరారు.



# మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికి

# బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.25)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం మహాదేవపూర్ గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి మరియు ఉమామహేశ్వర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని అహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆకుల ప్రభాకర్,మాజీ దేవాలయ చైర్మన్ ఆకుల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్,ఆకుల బాలకృష్ణ,బీబీనగర్ మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు పచ్చిమట్ల వంశీ గౌడ్,దేవరకొండ స్వామి,బడిని రాము గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శివశంకర మహామ్మాయి

# దేవాలయంలో పూర్ణాహుతి,అన్న ప్రసాద వితరణ.

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, జనసముద్ర దినపత్రిక ఫిబ్రవరి 25 ఉప్పల్ ఇంచార్జ్:-**



ఉప్పల్ లోని శ్రీ శివశంకర మహామ్మాయి దేవాలయంలో వార్షికోత్సవ కార్యక్రమాల సందర్భంగా పూర్ణాహుతి, మరియు అన్న ప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ సభ్యులు ఉప్పోజి బలవంత చారి, బిక్ష పతి,రాజు గోపాల చారి,శ్రీను,పల్లెర్ల గోపి, చోల్లేటి బ్రహ్మ చారి,పురుషోత్తం,శ్రీధర్,రాజ మల్లేశ్ చారి,శమిర్ పేట హనుమంతు రెడ్డి, బజార్ జగన్నాథ్ గౌడ్,శ్రీనివాస్ రావు,తీగ విఠల్ రావు, నర్సింగ్ రావయ,మామిల్ల బాల్ రాజు, శ్రీనివాస్, మల్లేశ్, మహేష్, సంతోష్,సాయి,శివ,ఉపేందర్,దువ్వల రామేశ్, మరియు ,శ్రీకాంత్ చారి,పాపయ్య గౌడ్,బుడిగె మల్లేశ్,ముదిగొండ రవి,జంగయ్య, తురాయి దాస్, మహేందర్, కృష్ణ,నరసింహ చారి, బాల్ రాజు, కృష్ణ,మోహన్ రెడ్డి,పసుపు నెటి రమేష ్,ప్రశాంత్ కుమార్,పవన్ కుమార్,వెంకటేశ్,భవాని శంకర్,సాయిరాం,గౌతమ్ చారి,సంతోష్ కుమార్,అశోక్ గౌడ్,తదితర భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



# కిష్టాపూర్ హాస్టల్ ప్రహర్ గోడ తక్కువ

# హైట్ ఉన్నందున ఆగతాయిలతో ఇబ్బంది పడుతున్న విద్యార్థులు

జనసముద్రం న్యూస్ రిపోర్టర్ జన్నారం మండలం

ఫిబ్రవరి 25 మంగళవారం రోజున మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కిస్టాపూర్ గ్రామ సమీపంలో గల కస్తూర్బా బాలికల హాస్టల్ ప్రహరీ గోడ తక్కువ ఎత్తుతో కూడి ఉన్నదని విద్యార్థినిలు నానా రకాలుగా ఇబ్బంది పడుతున్నారు హాస్టల్ ప్రక్కనే ఉన్న ఖాళీ స్థలంలో ఆగతాయిలు మద్యం సేవించుతూ సాయంత్రం సమయంలో హాస్టల్ ముందు నిల్చోని నానా రాకల్ గా ఇబ్బంది పెడుతున్నారని విద్యార్థినులు వాపోయారు తక్షణమే విద్యాసంస్థలు మరియు కలెక్టర్ స్పందించి కస్తూర్బా హాస్టల్ చుట్టూ ఉన్న ప్రహరీ గోడను మరో రెండు ఫీట్ల ఎత్తు లేపి పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు వెంటనే చూసి ప్రహరీ గోడ నిర్మాణం కొరకు బడ్జెట్ కేటాయించి ఇలాంటి సంఘటనలు జరగకుండా కాపాడాలని కస్తూర్బా విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు

# రిటైర్ వంటమాస్టర్ కి శాలువా పూలమాలతో ఘన సన్మానం

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 26
హుజూర్నగర్ నియోజకవర్గం:
సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ శ్రీనగర్ కాలనీ కాలనీకి చెందిన పొద్దుటూరిముత్యాల దాస్ కోటిరత్నము రిటైర్ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో శాల్వా పూలమాలతో ఘనంగాసన్మానం జరిగినది ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం పెన్షనర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య మాట్లాడుతూ మార్చి మాసం వరకు వేతనజీవులవిశ్రాంతిఉద్యోగులసమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసినారు.

ఒకవేళ అలా జరగకపోతే అమరనిరాహార దీక్ష చేయడానికిఉద్యోగులంతా ముందుంటారని హుజూర్నగర్ పెన్షనర్ల కార్యాలయంలో మాట్లాడినారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పొద్దుటూరి ముత్యాల దాస్ కోటి రత్నము వెంకటగిరి శ్రీలత ఏడుకొండలు



ప్రత్యూష జె నరసింహారావు వెంకటరమణ టీ కొండయ్య మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి
## - జిల్లా ఇంటర్ విద్యాధికారి కలకొండ రవీందర్ రెడ్డి




జనసముద్రం న్యూస్ కోహెడ
ఫిబ్రవరి 25 :(కోహెడ ప్రసాదరావు)
విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సిద్దిపేట జిల్లా ఇంటర్ విద్యాధికారి కలకొండ రవీందర్ రెడ్డి గారు అన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం జరిగిన వార్షికోత్సవం సందర్భంగా ఆయన పాల్గొని పై విధంగా అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్, ఇంటర్ జిల్లా విద్యాధికారి కలకొండ రవీందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ, రాబోయే పరీక్షల్లో విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఫలితాలలో జిల్లాలో అగ్రగామిగా ఉండాలని, ఆ దిశగా విద్యార్థులు అందరూ కష్టపడి మంచి ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. అధ్యాపకులు సహితం విద్యార్థులను ఉత్తమ ఫలితాలు సాధించే రీతిగా ప్రోత్సహించాలని ఆయన కోరారు.

ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించినసాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు యాదగిరి, రాజమౌళి, రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, రజిత, నీరజ, సీతారామయ్య, నరేష్, వెంకటరెడ్డి, అశోక్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ సిద్దబోయిన లక్ష్మన్న కు విప్లవ జోహార్లు



మహబూబాబాద్ జిల్లా,గంగారం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 25:
గంగారం గ్రామానికి చెందిన సీపీఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ సీనియర్ నాయకులు కామ్రేడ్ సిద్దబోయిన లక్ష్మన్న ఈ రోజు అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.వ్వారి మృతి పట్ల సిపిఐ ఎం ఎల్ న్యూ కొత్తగుడ సబ్ డివిజన్ కమిటీ తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ లక్ష్మన్న పార్థివ దేహం మీద పార్టీ జెండాను కప్పి వారికి విప్లవ జోహార్లు అర్పించడం జరిగింది.లక్ష్మన్న తను చిన్న వయస్సు నుంచే విప్లవోద్యమం లో ఏజెన్సీ ప్రస్థమైన గంగారం ఏరియాలో లో క్రియషీలకంగా పని చేసి ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి పార్టీ నిర్వహించిన ప్రజా ఉద్యమాలలో పాల్గొని ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపారని వారు అన్నారు. ఏజెన్సీ ప్రాంత పోడు భూముల సమస్య తునికాకు కూలీ రేట్ల పెంపుకు.మేకల చిల్లర వడ్డీ నాగులకు వ్యతిరేకంగా పోరాడి అనేకమైన నిర్ధందాలను ఎదుర్కొని తను చివరి శ్వాస వరకు సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ వైపు నిలిచి అమరత్వం చందడం గంగారం ఏరియా కు తీరని లోటు అని వారు అన్నారు.కామ్రేడ్ లక్ష్మన్న అంతిమ యాత్రలో సిపిఐ ఎం ఎల్ న్యూ పార్టీ నాయకులు కార్యకర్తలు. వజ్జ సమ్మక్క. పిఓ డబ్ల్యూ జిల్లా సహాయ కార్యదర్శి మాజీ ఎంపీటీసీ.జగ్గారావు.జెజ్జరి ఎర్ర వెంకటయ్య.జయక్క.నిర్మల. నారాయణ. సారమ్మ.సరోజన.పుల్లన్న. బూర్కా వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో కబడ్డీ క్రీడలో ప్రతిభ కనబరిచిన
## మహాత్మ జ్యోతిబా పూలే బాలుర పాఠశాల విద్యార్థి



జనసముద్రంన్యూస్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,:
అశ్వరావుపేట లో గల జ్యోతిబా పూలే బాలుర పాఠశాలకు చెందిన కే అశోక్ కుమార్ రాష్ట్ర కబడ్డీ క్రీడలో ఎంపిక కావడం జరిగింది.

జి అశోక్ కుమార్ అశ్వరావుపేట లో గల జ్యోతిబా పూలే బాలుర పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. ఎంపిక కాబడిన ప్రశంసా పత్రాన్ని జ్యోతిబా పూలే బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ రేణుక రాణి చేతుల మీదుగా అశోక్ కుమార్ కి అందజేశారు. ప్రిన్సిపాల్ రేణుక రాణి మాట్లాడుతూ మా పాఠశాలకు చెందిన అశోక్ కుమార్ మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి, జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయికి వెళ్లడానికి ఎంతో కృషి చేశాడు. ఎంతో పేద కుటుంబంలో జన్మించిన అశోక్ కుమార్ క్రీడలపట్ల మరియు చదువు పట్ల అత్యంత ఆసక్తి కలిగి ఉంటాడు. మట్టిలో మాణిక్యం అన్నట్లుగా సాధారణ స్థాయి నుండి మ్యాట్ మీద ఆడే స్థాయికి ఎదిగినందుకు చాలా సంతోషం అన్నారు , కష్టపడే వ్యక్తిత్వం, ఆ వ్యక్తిత్వమే ఈరోజు రాష్ట్రస్థాయిలో ఎంపిక అయ్యేలా చేసింది అందుకు మాకు మా సిబ్బందికి చాలా సంతోషకరం అన్నారు. అలాగే అశోక్ కుమార్ కు ఉన్న ఆసక్తిని గమనించి క్రీడలకు సంబంధించిన నియమ నిబంధనల విషయంలో గానీ ఆడే విధానంలో లోటుపాట్లను చక్కగా వివరిస్తూ మా పాఠశాల పీఈటి వసంత్ కూడా తన వంతు పాత్ర పోషించారు అన్నారు.

# బాలానగర్ కళ్యాణ్ నగర్ లో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక
## పూజలు 15వ బ్రహ్మోత్సవాలు ఘనంగా జరగనున్నాయి

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి 22.2.25.
బాలనగర్ కళ్యాణ్ నగర్ లోని శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు, 15వ బ్రహ్మోత్సవాలు ఘనంగా జరగనున్నాయి.ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరు కావాల్సిందిగా కోరుతూ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్. ని ఆలయ కమిటీ ప్రతినిధి పిఎస్ఎన్ మూర్తి ఆహ్వానించారు. ఈ మేరకు మంగళవారం రమేష్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆలయాన్ని సందర్శించి మహాదేవుడిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. మరియు శివరాత్రి సందర్భంగా జరిగే పూజా కార్యక్రమంలోనూ పాల్గొనాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పుష్ప రెడ్డి, మోహన్ రెడ్డి, మధు గౌడ్, ప్రసన్న కుమార్, శివ చౌదరి, నరేందర్, మధు, తదితరులు పాల్గొన్నారు



# సిసి రోడ్డు పనులను పరిశీలించిన
## మున్సిపల్ మాజీ చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి.25)
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:
మున్సిపల్ 1వ వార్డులోని ఎన్ ఎఫ్ సి నగర్ మరియు కొండాపూర్ లో 12 లక్షల నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులు పరిశీలించిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ఎన్ ఎఫ్ సి నగర్ మరియు కొండాపూర్ లో 12 లక్షల నిధులతో నిర్మిస్తున్న పనులను స్థానిక వార్డు మాజీ కౌన్సిలర్ తో కలిసి పరిశీలించడం జరిగింది అని,రానున్న రోజుల్లో ప్రతి వార్డులోని వాడలను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు నా వంతు కృషి తప్పకుండ చేస్తానని తెలుపుతూ సంబంధిత కాంట్రాక్టర్ కి రోడ్డు నిర్మాణ పనుల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా నాణ్యమైన సిమెంట్



వాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చందుపట్ల వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ చిలుగురి గోపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు




నాగరాజు ముదిరాజ్,మాజీ సర్పంచ్ రమేష్,బిఆర్ఎస్ నాయకులు ఇమ్మడి యాది రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి సందర్భంగా సందర్భంగా శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున
## స్వామి పంచదశ బ్రహ్మోత్సవాలకు హాజరైన వడ్డేపల్లి రాజేష్ రావు

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి 25.2.25
బాలానగర్ డివిజన్ పరిధిలోని కళ్యాణ్ నగర్ శ్రీ స్వామి ఆలయం నందు ఈ నెల 23'వ తేదీ నుండి నిర్వహిస్తున్న పంచదశ బ్రహ్మోత్సవాలు మరియు 32'వ మహాశివరాత్రి మహోత్సవల సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు, ఆలయ కమిటీ సభ్యులు వారికి పూర్ణ కుంభ స్వాగతం పలికిన అనంతరం, రాజేశ్వరరావు స్వామివారి దివ్యదర్శనమును గావించాగ, ఆలయ ప్రధానఅర్చకులువారికివేదశిర్వచనం ప్రసాదించారు, వారి ఆహ్వానాన్ని మన్నించి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నందుకు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు, అనంతరం వారు ఆలయంలో శివరాత్రి పర్వదినాన నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి కమిటీ సభ్యులను అడిగితెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్



రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు రమేష్,డివిజన్ అధ్యక్షులు కిరణ్,డివిజన్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి,నరేందర్ గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షులు



పి.ఎస్.ఎన్.మూర్తి ప్రధాన కార్యదర్శి టీ.సి.ప్రసాద్ , కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి ఖ్యాతిని నలుదిశగా చాటుతున్న 'సిటీస్టైల్ జిమ్'

**- బాబాయి నమ్మకాన్ని వమ్ముచేయని జి.వి. రామిరెడ్డి**
**- ఏజన్సీలో మట్టిలోని మాణ్యిక్యాలను వెలికితీస్తున్న వైనం**
**- జిమ్ నిర్వహణతో పాటు ఎంపిటిసిగా సేవలందిస్తున్న 'గొంగడి'**

జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 25 (భద్రాచలం):
'సిటీస్టైల్ జిమ్' ఈ పేరు చెబితే భద్రాచలం ఏజన్సీ ప్రాంతంలో తెలియనివారుండరు. ఏజన్సీలోని ఎంతో మంది యువతకు శిక్షణ ఇస్తూ వారి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు కెరీర్‌పరంగాఎదిగేందుకుఎంతో దోహదపడుతుంది. సిటీస్టైల్ జిమ్లో లో శిక్షణ పొందిన ఎంతో మంది నేడు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి భద్రాద్రి ఖ్యాతిని నలుదిశలా చాటుతున్నారు. ఏజన్సీ ప్రాంత ప్రజల మన్ననలను పొందుతున్న 'సిటీస్టైల్ జిమ్'ను గత 32 ఏళ్ళ క్రితం భద్రాచలానికి చెందిన రామిరెడ్డి అనగా ఇటీవల మహిళా క్రికెట్ విభాగంలో దేశం తరపున ఆడి గెలిచిన త్రిష తండ్రి ప్రారంభించారు. అనంతరం త్రిష క్రికెట్ శిక్షణ నిమిత్తం రామిరెడ్డి హైదరాబాద్కు మకాం మార్చగా, తన బాబాయి ప్రారంభించిన జిమ్ ను నాటి నుండి నేటి వరకు గొంగడి వెంకటరామిరెడ్డి(జి. వి. రామిరెడ్డి) నడిపిస్తున్నారు.

లాభాపేక్ష చూడకుండా... పేద, ధనిక తేడా లేకుండా... ఏజన్సీలో మట్టిలోని మాణిక్యాలను వెలికి తీసి వారికి శిక్షణ ఇచ్చి జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దుతున్నారు జి. వి. రామిరెడ్డి. ప్రస్తుత పరిస్థితుల్లో చిన్న కుటుంబం గడవాలంటేనే ఎంతో ఖర్చుతో కూడుకుంటుంది.



అలాంటిది ఒక జిమ్ము అద్దెలు చెల్లించుకుంటూ నిర్వహణ చేపట్టాలంటే ఎంతో సాహసమనే చెప్పాలి. అదే విధంగా ఎక్కడ పోటీలు జరిగినా జిమ్లో శిక్షణ పొందే వారిని ఆయా ప్రాంతాలకు తీసుకెళ్ళి వారిని పోటీలో నిలిపి విజేతలుగా తిరిగి వస్తున్నారు. శిక్షణ పొందే వారు ఫీజు రూపంలో కొంత చెల్లించినా, ఇవ్వకున్నా నిర్వహణ మాత్రం ఆపకుండా ఈ ప్రాంత యువతకు, విద్యార్థులకు ప్రతి రోజు వ్యాయాయం చేయడం వలన కలిగే ప్రయోజనాలను వివరిస్తూ వారిలో మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తూ జీవితంలో ఏ విధంగా అభివృద్ధి చెందాలి, ఎలా సాధించాలో వివరిస్తున్నారు.

**ఎంపిటీసగానూ తనదైన ముద్ర....**

ఓ పక్క భద్రాచలంలో జిమ్ నిర్వహణను చేపడుతూనే స్వగ్రామం సమీపంలో ఆంధ్రాలో గల ఎటపాక మండలం, గుండాలకు చెందిన జి.వి. రామిరెడ్డి ఎంపిటిసిగానూ సేవలందిస్తున్నారు. పేద ప్రజలకు ప్రభుత్వం ద్వారా అందాల్సిన పలు



పథకాలు వారికి అందే విధంగా కృషి చేస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ ఆ ప్రాంత ప్రజల మన్ననలు పొందుతున్నారు. సమస్య అంటూ తన వద్దకు ఎవరైనా వస్తే సత్వరమే స్పందించే గుణమున్న రామిరెడ్డి ఆ ప్రాంత ప్రజల మన్ననలు పొందారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. పార్టీలకు అతీతంగా రామిరెడ్డి ప్రజాభిమానాన్ని చూరగొనడం విశేషం. ముమ్ముందు 'సిటీస్టైల్ జిమ్' ద్వారా ఏజన్సీ ప్రాంత యువతకు శిక్షణ ఇచ్చి భద్రాద్రి పుణ్యక్షేత్రం ప్రతిష్టను మరింత పెంచే విధంగా జిమ్ నిర్వహకులు, గుండాల ఎంపిటిసి జి. వి. రామిరెడ్డి తన శక్తి మేరకు కృషి చేయాలని ఆయన వద్ద శిక్షణ పొందిన, పొందుతున్న ఎందరో యువకులతో పాటు ఈ ప్రాంత ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# సామూహిక జన్మదిన వేడుకలు జరుపుకున్న కాజా మొయినుద్దీన్ రషీ మున్నీసా

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 26:
హుజూర్నగర్ నియోజకవర్గ ఆర్సి అలవాల రవి సూర్యాపేట జిల్లా కోదాడ వచ్చేనెల 16 17 18 తారీకుల్లో జరగనున్న రాష్ట్రస్థాయి ప్రభుత్వ పెన్షనర్ల క్రీడా సంస్కృతిక ఉత్సవాలు పెన్షనర్ల ఐక్యతకు నాంది పలకాలని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావేల సీతారామయ్య పిలుపునిచ్చారు మంగళవారం జరిగిన జన్మదిన వేడుకలు ఆయన పాల్గొని ప్రసంగించారు కోదాడలో జరగనున్న రాష్ట్రస్థాయి పెన్షనర్ల క్రీడా సంస్కృతిక ఉత్సవాలకు తెలంగాణ రాష్ట్రంలో మంచి స్పందన లభిస్తున్నట్లు వెల్లడించారు సుమారు 500 మంది క్రీడాకారులు పాల్గొనే అవకాశం ఉందన్నారు క్రీడాకారులు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు ఈ పోటీల విజయవంతనికి జిల్లా సంఘాలు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు



వెల్లడించారు ముఖ్యంగా కోదాడ యూనిట్ 4 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేసినట్లు వెల్లడించారు మహిళ పెన్షనర్లు కూడా అధిక సంఖ్యలో పాల్గొన్నట్లు తెలిపారు ముఖ్యంగా మహిళలకు మ్యూజికల్ చైర్స్ పోటీలతో పాటు



క్యారమ్స్ టెన్ని కాయిటు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎండి ఖాజా మొయినుద్దీన్ రషీ ఉన్నిసా రషీద్ సలీం షాబేర్ అబ్దుల్ కనీ షాబీర్జానీ పాషా ఫరీదా నగేమా

# పతంజలి యోగ శిక్షకుల ఆధ్వర్యంలో యోగ గురువులకు సన్మానం బెరి రామచందర్ యాదవ్




జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి
కూకట్పల్లి నియోజకవర్గంలో ఏడవ వార్షికోత్సవం ఉచిత పతాంజలి యోగా శిక్షకుల ఆధ్వర్యంలో యోగ గురువులకు సన్మానం
నూనె సురేందర్ గురూజీ మరియు గారెల వెంకటేష్ ముదిరాజ్ గురువు కి ఘన సన్మానం షేక్ ఖాసిం మరియు ఆనంద్ రావు, భేరి రామచందర్ యాదవ్ గంట యోగ – జీవితకాల ఆరోగ్యకర జీవితం : బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ యోగా ద్వారా మానసిక శారీరక దారుఢ్యాన్ని పెంచుకోవచ్చు నిత్యం యోగా చేయడం వల్ల మానసిక శారీరక దారుఢ్యాన్ని పెంచుకోవచ్చు అని గుల్మోహర్ పార్క్ లో నిర్వహించిన ఏడవ పతాంజలి ఉచిత యోగ వార్షికోత్సవ దినం సందర్భంగా కాలనీ అధ్యక్షులు షేక్ కాసిం ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు తెలియజేశారు.

యోగ వల్ల ఏకాగ్రత పెరుగుతుందని అందరూ ప్రతిరోజు ఒక గంట యోగాకి కేటాయించాలని కోరారు. రోగం వచ్చాక నయం చేసుకోవడం కంటే ముందే నిరోధించుకోవాలని నిత్యం యోగా చేయడం వలన బిపి షుగర్ మరియు క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులను నియంత్రించుకోవచ్చని యోగ గురూజీ నూనె సురేందర్ పటేల్ తెలియజేశారు. ఏడు సంవత్సరాల నుండి గుల్మోహర్ పార్కులో నిత్యం ప్రతిరోజు ఉదయం 6 నుండి 7 గంటల వరకు యోగా తరగతులు జరుగుతున్నాయి. అందరికీ యోగా పైన అవగాహన రావాలని యోగా తరగతులకు హాజరుకావాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని యోగా గురూజీ గారెల వెంకటేష్ తెలియజేశారు.

సీనియర్ సభ్యులు నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు శ్రీభేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ ఉచిత యోగ మనకు అందుబాటులో ఉండటం మన అదృష్టమని అన్నారు. ఈ సదుపాయాన్ని అందరూ వినియోగించుకొని ఆరోగ్యాలను కాపాడుకోవాలని అన్నారు. హాస్పిటల్లో అధిక బిల్లులు చెల్లించడం కన్నా ఒక గంట టైం కేటాయించి ఉచిత యోగ నేర్చుకోవడం ఉత్తమం ఆరోగ్యకరం అని అన్నారు. మనిషికి ఆరోగ్యానికి మించిన సంపద మరొకటి లేదని అన్నారు. నెల అంత కష్టపడి సంపాదించిన సంపదనంత హాస్పిటల్ బిల్లులా కట్టే కంటే ఈ ఉరుకుల పరుగుల జీవితంలో మనది కాదనుకొని ఒక గంట యోగాకు కేటాయిస్తే కుటుంబం మొత్తం హాయిగా జీవించేయొచ్చు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏడవ వార్షికోత్సవంలో పాల్గొన్న వారిలో ప్రధాన కార్యదర్శి ఆనంద్ కుమార్, సీనియర్ సభ్యులు అన్నపూర్ణ, అమృత, లక్ష్మి, ఉదయ్ కుమారి, శశి, వసుంధర, పుష్ప, పద్మ, రాధ, భార్గవి, రాజనాల రాజేంద్రప్రసాద్ తెలంగాణ ఏపీ సినిమా డిస్టిబూటర్ సెక్టార్ సెక్రెటరీ సినిమా ప్రొడ్యూసర్, దీప, రవికాంత్, నాగేష్ నాయక్ ధనలక్ష్మి, కీమ్చంద్, శ్రీశైలం,సురేష్ , శ్రీరామ్, ప్రసాద్ జూనియర్, సాయినాథ్, భీమేష్ రెడ్డి, సద్గుణ, రాజు, సదానంద్, సత్యనారాయణ, స్వప్న, కళ్యాణి, వరప్రసాద్ రెడ్డి, శ్రీహరి, గణేష్, అజయ్ యాదవ్, మరియు 60 మంది సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిని అధిరోహించాలి

## -జిల్లా కలెక్టర్ హనుమంతరావు



యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.25)
జనసముద్రం న్యూస్
భువనగిరి పట్టణంలోని ఎంఎన్ఆర్ గార్డెన్ నందు ఎస్సీ,ఎస్టీ,బీసీ వసతి గృహ సంక్షేమ 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ప్రేరణ అవగాహన తరగతులునిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అందరూ కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని,రాబోవు 23 రోజులలో పరీక్షలకు ప్రణాళిక వేసుకొని మంచిగా చదివి 100% శాతం ఉత్తీర్ణత పొంది జిల్లాకు,తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని తెలిపారు.

పదవ తరగతి అనేది విద్యార్థులకు జీవితంలో పై స్థాయికి వెళ్ళడానికి మొదటి మెట్టు అని కలెక్టర్ సూచించారు.విద్యార్థులు ఒకటికి రెండు సార్లు చదివితనకుతానేఅంకితభావంతోవ్రాసిపరిశోధించుకోవాలన్నారు.ప్రభుత్వం సంక్షేమ హాస్టల్స్ లో మంచి భోజనం అందజేస్తున్నందున సమయానికి ఫుడ్ తిని జ్ఞాపకశక్తి పెంచుకొని మంచిగా చదవాలన్నారు. బీద కుటుంబం నుండి ఉన్నత స్థాయికి ఎదగాలంటే తరతరాలగా మార్చేది చదువు ఒకటే మార్గం అని కలెక్టర్ హితవు పలికారు.మంచిగా చదువుకొని జిల్లాలో పదవ తరగతిలో ఎవ్వరైతే టాప్ మార్కులు సాధిస్తారో వారికి సైకిల్ బహుమతిగా ఇచ్చి తలిదండ్రుల,జిల్లా యంత్రాంగం సమక్షంలో పెద్ద ఎత్తున సన్మానం చేస్తామని కలెక్టర్ తెలిపారు.

తదుపరి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువును ఇష్టంగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని,ఒక మంచి స్థాయికి ఎదగాలంటే మంచిగా చదివి జీవితంలో తలిదండ్రుల యొక్క ఆశయాలను నెరవేర్చాలన్నారు. పరీక్షలు దగ్గరకు వస్తున్నందున కష్టపడి పొడితత్వముతో చదివి మంచి మార్కులు తెచ్చుకొని తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు జిల్లాకు మంచి పేరుతేవాలని సూచించారు.

ఈకార్యక్రమంలోవిద్యశాఖఅధికారి సత్యనారాయణ, జిల్లాగ్రామీణాభివృద్ధి అధికారి నాగి రెడ్డి,వెనుకబడిన తరగతుల అధికారి యాదయ్య,సాంఘిక సంక్షేమ అధికారివసంతకుమారి,జేఏసీ చైర్మన్ ఎం.ఉపేందర్ రెడ్డి,ఏ ఎస్ డబ్ల్యూ ఓ తారాబాయి, ఇంపాక్ట్ మోటివేషనల్ టీం,డబ్ల్యూహెచ్వోస్ ప్రెసిడెంట్ ఇమాన్యూల్,సెక్రెటరీ శైలజ,వసతి గృహ సంక్షేమ అధికారులుఆనంద్,విజయశాంతి,రమాదేవి,సునీల్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరంకు విశేష స్పందన

## ఉచిత వైద్యం, కంటి ఆపరేషన్లు చేస్తున్న న్యూవే ఫౌండేషన్ & శ్రీ సత్య కంటి హాస్పిటల్




మానుకోట జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 25
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం ఇరుషులాపురం గ్రామంలో నిర్వహించిన హెల్త్ క్యాంపుకు ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. మానుకోట జిల్లా కేంద్రంకు చెందిన న్యూవే ఫౌండేషన్, శ్రీసత్య లయన్స్ కంటి దవాఖాన ఆధ్వర్యంలో నిర్వహించిన
ఈ క్యాంపుకు విశేష స్పందనలభించింది. వృద్ధులు, మహిళలు, యువకులు భారీ సంఖ్యలో విచ్చేసి తమ ఆరోగ్య సమస్యలు తెలుపుకున్నారు.

న్యూవే ఫౌండేషన్, శ్రీసత్య లయన్స్ కంటి హాస్పిటల్ చారిటబుల్ ట్రస్ట్, బేరా సోసైటీ చైర్మన్ డాక్టర్ లయన్ ధారావత్ రెడ్డి నాయక్ ఆధ్వర్యంలో బయ్యారం మండలం ఇరుషులాపురం గ్రామం నందు ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరంలో ప్రజలనుంచి ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో కంటి పరీక్షలు, ఎండి జనరల్, బీపీ, షుగర్, మూత్ర పరీక్షలు, థైరాయిడ్ పరీక్షలు చేసి, మందుల పంపిణీ, ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ శ్రీసత్య లయన్స్ కంటి హాస్పిటల్వారిసహకారంతోశక్రవారంమహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం, ఇరుసులపురం గ్రామంలో ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరం పేదలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎటువంటి ఫీజు లేకుండా మన ఇంటి దగ్గరికి వచ్చి ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్న లయన్స్ క్లబ్ కంటి హాస్పిటల్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు. మారుమూల గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నందుకు, మరియు అవగాహన కల్పిస్తున్న శ్రీ సత్య లయన్స్ కంటి హాస్పిటల్ లకు ప్రతేక ధన్యవాదములు. ఈ ఉచిత కంటి ఆపరేషన్ కార్యక్రమంలో న్యూవే ఫౌండేషన్, శ్రీసత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, భేరా సొసైటీ చైర్మన్ లయన్ డాక్టర్ ధారావత్ రెడ్డి నాయక్, మేనేజర్ ధారావత్ బాలు నాయక్, అంగోత్ అఖిల్, రాజేష్, పి ఆర్ ఓ మోహన్ నాయక్, ప్రముఖ జర్నలిస్టు పురుషోత్తం, ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్ జాటోత్ రాజశేఖర్, జీఎన్ఎమ్ వాంకుడోత్ వెన్నెల, దివ్య, సానియా, ఏఎన్ఎమ్ స్వర్ణలత, కవిత, రమాదేవి, ఉపేంద్ర బాయ్, ఆశ వర్కర్స్ సావిత్రి, రామ్ భాయ్, కౌసల్య, ఇరుషులాపురం గ్రామప్రజలు, యువకులు, శ్రీసత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# శ్రీ ద్వాదశ భువనేశ్వరి జ్యోతి లింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి హాజరైన జి వి ఆర్




జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి 25.2.25
కూకట్పల్లి నియోజక వర్గం లోని కూకట్పల్లి గ్రామ (కొత్త శివాలయం) శ్రీ ద్వాదశ భువనేశ్వరి జ్యోతిర్లింగేశ్వర (శివపార్వతుల) స్వామి కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ బండి రమేష్ మరియు కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ గొట్టుముక్కల వెంకటేశ్వర రావు
ఈకార్యక్రమంలోఆలయకమిటీ చైర్మన్ గొట్టుముక్కల నాగేశ్వర్ రావు ఆలయ కమిటీ సభ్యులు రంగా భాస్కర్ గౌడ్ సురువు వెంకట్ రావు, ఐతాబాద శారద శ్రీనివాస్ గంట విద్యాసాగర్ శ్రీకాంత్ ముదిరాజ్ పుత్ర కృష్ణ తదితరులు పాల్గొన్నారు...

# బొల్లెపల్లి కాలువలో గుర్రపు డెక్క ఆకు తొలగింపు పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.25)
జనసముద్రం న్యూస్ బీబీనగర్:
బొల్లెపల్లికాల్వలోగుర్రపు డెక్క ఆకు,కంప చెట్లు తొలగింపు పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్,మాజీ ఎంపిటిసి పంజాల వెంకటేష్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు చందు నాయక్,బాలా నాయక్,రక్తం కృష్ణ,యువజన నాయకులు సోమ శివ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చందుపట్ల గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం






జనసముద్రం న్యూస్,(ఫిబ్రవరి.25) :
ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హొప్ వారిలి సహకారం తో బేతేస్తా ఆధ్వర్యంలో చందుపట్ల గ్రామం లో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది
ఈ కార్యక్రమం లో చందుపట్ల మాజీ సర్పంచ్ చిన్నం పాండు కంకల కిష్టయ్య ఒబేతేస్తా చైర్మన్ జాన్ ప్రసాద్ సుర్వి సంపత్ గౌడ్ మహేష్ దినకర్ డేవిడ్ ఈ వైద్య శిబిరంలో 300 మందికి ఉచితంగా ఎటువంటి డాక్టర్ కన్సల్టేషన్ ఫీజు లేకుండా రక్త పరీక్షలు, బిపి , షుగర్, ఎక్స్-రే, ఇ సి జి, కంటి పరీక్షలు మరియు అద్దాలు పంపిణీ చేయడం జరిగింది మెడికల్ క్యాంపు టీమ్ లీడర్ జంగా జయరాజు తెలిపారు.
ఈ మెడికల్ క్యాంపులో ఎక్సరే మరియు ఈసీజీ, పంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది.


# స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించిన

## క్రీడపై విద్యార్థులు దృష్టి సారించాలి. జూకంటి శ్రీకాంత్




జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి 22.2.25
కూకట్ పల్లి తెలంగాణ జాగృతి స్టూడెంట్ ఫెడరేషన్ స్పోర్ట్స్ మీట్ 2025 పేరుతో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జూకంటి శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం టాస్క్ వేసి క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో వారికి ఉన్న ఆసక్తిని చూపించుకునే అవకాశం దక్కుతుందని ఆయన తెలియజేశారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం మంచి శుభ పరిణామం అని ఈ కార్యక్రమంలో జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సైతం పాల్గొని విద్యార్థులను ప్రేరేపించేలా వారికి మంచి ప్రగతి సూత్రాలను వివరించారని తెలిపారు. స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం ద్వారా క్రీడారంగంలో ప్రతిభ కనబరిచే విద్యార్థులను గుర్తించి వారిని మరింత ఉన్నత స్థానానికి తీసుకొని వెళ్లేలా కృషి చేయడానికి ఎంతో దోహదపడుతుందని ఆయన అన్నారు. ఈ స్పోర్ట్స్ మీట్ లో కూకట్ పల్లి టీమ్ నుండి వర్షిత్, రాధా శ్రీ, సందీప్, సుకుమార్, అహ్మద్, అరవింద్,అఖిల్ఈకార్యక్రమంలో పాలుపంచుకోవడంలో శ్రీకాంత్ ప్రముఖ పాత్రను పోషించారు.

# ఘనంగా నెల్లుట్ల స్వాధ్వీమణి పదవీ విరమణ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 25
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గంధంపెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలు నెల్లుట్ల స్వాధ్వీమణి పదవీ విరమణ అంగరంగ వైభవంగా నిర్వహించారు
పాఠశాల స్టాప్... గత 34 సంవత్సరాలుగా బయ్యారం మండలంలో ఆయా గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ బోధించి చాలా మంది విద్యార్థుల మన్ననలు పొందిన ఉపాధ్యాయురాలు
స్వాధ్వీమణి, ఆర్ వి ప్రసాద్ రావు లకు పాఠశాలలో తోటి ఉపాధ్యాయులు, బంధువులు, విద్యార్థులు ఘనంగా సన్మానం చేశారు...
ఈ సన్మాన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విశ్రాంతి ఉపాధ్యాయులు, జర్నలిస్టులు మాటేటి వేణు, మురళీకృష్ణ,టీయూడబ్ల్యూజే( ఐజేయు) మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి, ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు ఉమ్మగాని మధు, తదితరులు పాల్గొన్నారు...

# పెసర వరి క్షేత్రాల పరిశీలన



జనసముద్రం న్యూస్ భీమారం ఫిబ్రవరి 25:
భీమారం మండలంలోని కాజిపల్లి, అంకుషాపూర్ గ్రామాల్లోని పెసర వరి క్షేత్రాలను మంగళవారం రోజున భీమారం మండల వ్యవసాయ అధికారి సుధాకర్ క్షేత్రస్థాయి లో పరిశీలించారు, వ్యవసాయ అధికారి సుధాకర్ రైతులతో మాట్లాడుతూ పెసరలో రసం పీల్చే పురుగులను గుర్తించడం జరిగిందన్నారు వాటి నివారణకు ఇమీడ క్లోప్రిడ్ ఒక మిల్లీలీటర్ లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసి నివారించు కోవచ్చు అన్నారు, వరిలో జింక్ లోపాన్ని గుర్తించడం జరిగిందని దీని నివారణకు 100 గ్రాముల చె జింక్ పన్నెండుశాతం15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచ్చికారి చేసుకోవాలన్నారు, వారి వెంట వ్యవసాయ విస్తీర్ణాధికారి అరుణ్ కుమార్, అంకుశపూర్, కాజిపల్లి రైతులు ఉన్నారు

# అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి



జన సముద్రం న్యూస్,ఫిబ్రవరి 25
చిన్న శంకరంపేట మండలం మెదక్ జిల్లా
నార్సింగ్ మండలం జప్తిశివునురు గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్త ద్యానబోయిన బాల మల్లయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్నా మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.
ఈ కార్యక్రమంలో చిన్న శంకరంపేట మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు పట్లోరి రాజు, నార్సింగ్ మాజీ జడ్పిటిసి కృష్ణ గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 25

మహాబూబబాద్ జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, లతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు,

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో (46) పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు ఉదయం 9.30 నుండి 12.30 వరకు పరీక్షలు ఉంటాయన్నారు,

పరీక్షల నిర్వహణకు చీఫ్ సుపర్డెంట్స్ (46) మంది, డిపార్ట్మెంట్ అధికారులు (46) మంది, (11) మంది జిల్లా అధికారులను నియమించడం జరిగిందనీ, జిల్లాలో (4189) మంది బాలులు, (4005) మంది బాలికలు మొత్తం (8194) విద్యార్థినీ,విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు,

అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని సూచించారు,

ఈ సమావేశంలో మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు కె.కృష్ణవేణి, జి.గణేష్, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మురళీధర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మదర్, డిపిఓ హరిప్రసాద్, ప్రోగ్రాం అధికారి శ్రీరాములు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే సామాజిక న్యాయం సాధ్యం

## ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభలో పాల్గొన్న ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ :





ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 25

ఉట్నూర్ : సబ్బండ వర్గాలకు సమ న్యాయాన్ని చేకూర్చేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. మంగళవారం ఉట్నూరు మండల కేంద్రంలోని తిరుమల ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రితంతో కలసి పాల్గొన్నారు. ముందుగా మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్, లోక్ సాహిర్ అన్నాబావు సాఠె, మాజీ ఉప రాష్ట్రపతి బాబు జగజీవన్ రాం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం డప్పు చప్పుల మధ్య సభ ప్రాంగణానికి చేరుకున్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహసోపేతమైన ఎస్సీ వర్గీకరణ నిర్ణయాన్ని తీసుకున్నారని తెలిపారు.

ప్రతి పక్షనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు రాష్ట్రంలో కులగనున్న చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు.10ఏళ్ళు అధికారంలో ఉన్న బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు చేయలేని అభివృద్ధిని 1 సంవత్సరంలో చేసి చూపెట్టారన్నారు.బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు సీఎం రేవంత్ రెడ్డి ను బద్నామ్ చేస్తున్నాయని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కొందరు బీజేపీ కనుసన్నలో నడుచుకుంటూ... బీజేపీ పార్టీ వల్లే వర్గీకరణ సాధ్యమైందని చెప్పుకోవడం సరైనది కాదని అన్నారు. దేశంలో మతాల, కులాల మధ్య చిచ్చు పెట్టి ప్రశాంతంగా ఉన్న భారతవణిని అగ్ని గుండగా మార్చింది బీజేపీ పార్టీ కాదా అని ప్రశ్నించారు.దళితులు, ఆదివాసిలపై దాడులు చేస్తున్న మతతత్వ బీజేపీ పార్టీకి వత్తాసు పలకడం దేనికి సంకేతమని, రాబోయే రోజుల్లో దేశం ప్రమాదాన్ని ఎదురుకోబోతుందని, రాజ్యాంగమే మనకు రక్ష అని, ఆ రాజ్యాంగాన్ని రక్షించడానికి కాంగ్రెస్ పార్టీ ముందుండి పోరాటం చేస్తుందని అన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కింద 12కోట్ల మంజూరు చేశామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ కి ఎంపికైన

## మానుకోట ఆడబిడ్డలు బానోతు వనిత మరియు మంజుల




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 25

మహబూబాబాద్ జిల్లా లో సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్స్ లో మాస్టర్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ లో భాగంగా 35 సంవత్సరాల పైబడిన మహిళలకు మరియు పురుషులకు నిర్వహించిన పోటీ లలో మహబూబాబాద్ జిల్లా నుండి పాల్గొన్న బానోతు వనిత 400 మీటర్ల పరుగు పంధంలో మొదటి స్థానము మరియు లాంగ్ జంప్ లో తృతీయ స్థానము సాధించారు అదేవిధంగా మహబూబాబాద్ స్పోర్ట్స్ సెక్రటరీ అయిన మంజుల షాట్ పుట్ లో రెండవ స్థానము డిస్కస్త్రోలో మూడవ స్థానము సాధించారు వీరు ఇరువురు త్వరలో జరిగే జాతీయస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో తెలంగాణ రాష్ట్రం కు ప్రాతినిధ్యం చేస్తారు వీరికి రాష్ట్ర కార్యదర్శి రామారావు బహుమతి ప్రధానోత్సవం చేసి అభినందించారు మహిళలు ఏ వయసు వారైన కష్టపడితే ఫలితం తప్పకుండా ఉంటుందని వీరిని చూసిన తర్వాత కలుగుతుంది వీరిలో బానోత్ వనిత సైన్యంలో సేవలందించి పదవి విరమణ చేసినారు అయినా కూడా దేశం మీద మక్కువతో ఇలాంటి క్రీడలలో పాల్గొని తన సత్తా చాటుతున్నారు ఈ సందర్భంగా వనితను మరియు మంజులను పలువురు అభినందించారు

# ప్రాజెక్ట్ సంపూర్ణ - సర్కిల్ టైం ఆక్టివిటీ

## సామాజిక భావోద్వేగాలు ఎలా ఆదిగమించాలో విద్యార్థులకు తెలుపడం



చొప్పదండి(జనసముద్రం న్యూస్):

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో నడుస్తున్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాల రుక్మాపూర్, కరీంనగర్ జిల్లాలో సొసైటీ ద్వారా నిర్వహిస్తున్న సంపూర్ణ ప్రాజెక్ట్ చొరవతో సంపూర్ణ బాలల వికాసం కార్యక్రమాన్ని పాఠశాలలో నిర్వహించనైనది. దీనిలో సామాజిక బావోద్వేగాలను ఎలా ఆదిగమించాలి అనేవి పిల్లలకు నేర్పించడం జరిగింది. (సర్కిల్ టైం ఆక్టివిటీ) వృత్త సమయం ఇది పాఠశాలలో పిల్లలతో చేసే ఒక ప్రత్యేక సమయం,

ఈ సమయంలో పిల్లలు వినడం, మాట్లాడటం, పంచుకోవడం వంటివి చేస్తారు. విద్యార్థుల్లో రక్షణ మరియు సానుకూల వాతావరణం నెలకొల్పడానికి ఇది సహాయపడుతుంది. ఈ కార్యక్రమంలో కల్నల్ కేసి రావ్, డైరెక్టర్, జి.కాళహస్తి, గౌతమ మొదలగు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# తాటిచెట్టు లేకుంటే మా జీవనాధారం ఎలా? — గౌడన్నల ఆవేదన.

## మా వృత్తిని కాపాడండి - ముసిగింపుల దేవయ్య, గునగాని నాగేష్, ఆకుల శ్రీనివాస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి







మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 25

మహాబూబాబాద్ జిల్లాలో తాటి చెట్లను నరికివేత ఆపండి తాటికల్లు పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోండి"

**తాటి చెట్టు లేకుంటే మా వృత్తి ఎలా?"**

తాత ముత్తాతల నుండి వస్తున్న గౌడ వృత్తిని నమ్ముకొని జీవిస్తున్నామని, కానీ తాటి చెట్లను నరికివేయడం వల్ల తమ జీవనాధారం కోల్పోతున్నామని గీత కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వమే ముందుకు వచ్చి తాటి చెట్లను పెంచే కార్యక్రమాలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.

తాటికల్లుఆరోగ్యానికి మేలు చేస్తుంది" ముసిగింపుల దేవయ్య..

"తాటి చెట్టు ప్రకృతి ప్రసాదం. దాని నుంచి తీసే తాటికల్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. కానీ ప్రజలు రసాయనాలతో కల్తీ చేసిన మద్యం వైపు మొగ్గు చూపుతుండటంతో అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయి.

శుద్ధమైన తాటికల్లు అందించడానికి మేము ఎంతగానో కష్టపడుతున్నాం" అని ముసిగింపుల దేవయ్య అన్నారు.

"గౌడ వృత్తి కత్తిమీద సామే" గునగాని నాగేష్ .

"చెట్టు ఎక్కి తాటి చెట్టు నుండి కల్లు తీసుకోవడం సులభం కాదు. ప్రతి రోజూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని చెట్లెక్కుతాం. మేము చేసే ఈ కష్టం అర్థం చేసుకోకుండా, మమ్మల్ని పట్టించుకోకుండా బెల్ట్ షాపులను ప్రోత్సహించడం బాధాకరం" అని గునగాని వాపోయారు.

బెల్ట్ షాపుల ముప్పు మాదకద్రవ్యాల బారిన ప్రజలు" ముసిగింపుల ఆకుల శ్రీనివాస్.

"ప్రభుత్వం నిషేధించాల్సింది బెల్ట్ షాపులు. మద్యం వల్ల ప్రజలు ఆరోగ్యాన్ని కోల్పోతున్నారు. తాటికల్లు ప్రకృతిసిద్ధమైనది, ఆరోగ్యకరమైనది. దీన్ని ప్రోత్సహిస్తే ప్రజలకు మేలు, గౌడ వృత్తికి ప్రోత్సాహం" అని ఆకుల శ్రీనివాస్ తెలిపారు.

తాటి చెట్ల సంఖ్య తగ్గిపోతుంది ఈ సమస్యపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి"

"తాటి చెట్లు తగ్గిపోతున్నాయి. ఇది మా వృత్తికి ముప్పుగా మారింది. తాటి చెట్లు లేనిపక్షంలో తాటికల్లు ఎక్కడి నుంచి వస్తుంది? ప్రభుత్వం స్పందించి తాటి చెట్లను నాటే కార్యక్రమాలు చేపట్టాలి" గీత కార్మికులు అని ముసిగింపుల దేవయ్య, గునగాని నాగేష్, ఆకుల శ్రీనివాస్ కోరారు.

నగరవాసులకుశుద్ధమైన తాటికల్లు అందించాలంటే.

%"నగరవాసులు తాటికల్లుకు మక్కువ పెంచుకుంటున్నారు. కానీ గ్రామాలకే రావాల్సిన పరిస్థితి. పట్టణాల్లో తాటికల్లును అందించేందుకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేస్తే, మాకు ఉపాధి లభిస్తుంది" అని ముసిగింపుల దేవయ్య, గునగాని నాగేష్, ఆకుల శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు.

ప్రకృతిని కాపాడితేనే మాకు భవిష్యత్తు" గీత కార్మికులు.

"ప్రకృతి మమ్మల్ని కాపాడుతుంది, కానీ మనం ప్రకృతినికాపాడాలి. తాటి చెట్లను నరికివేయకుండా, కొత్త చెట్లను నాటే కార్యక్రమాలు చేపట్టాలి. అప్పుడే మా వృత్తి కొనసాగుతుంది" అని అన్నారు.

"ప్రభుత్వం గౌడ వృత్తిని కాపాడాలి" ముసిగింపుల దేవయ్య, గునగాని నాగేష్ ఆకుల శ్రీనివాస్.

"ప్రభుత్వం మాకు ఆర్థిక సహాయం అందించాలని, తాటికల్లును మార్కెట్ చేయడానికి ప్రత్యేక దుకాణాలను ఏర్పాటు చేయాలని, తాటి చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించాలని మేము కోరుతున్నాం" అని ముసిగింపుల దేవయ్య, గునగాని నాగేష్, ఆకుల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

ప్రజలు సహకరించాలి తాటి చెట్లను కాపాడాలి"

ప్రజల సహకారం లేకుండా తాటి చెట్లను కాపాడడం కష్టం. తాటి చెట్లను నరికివేయడం ఆపాలి. గ్రామాల్లో తాటి చెట్లు పెరిగేలా చర్యలు తీసుకోవాలి" అని గీత కార్మికులు సూచించారు.

తాటికల్లు కోసం పోరాటం చేస్తాం!" గౌడ గీత కార్మికులు ..

"మా వృత్తిని కాపాడుకోవడానికి మేము పోరాడతాం. తాటి చెట్లను నరికివేయకూడదని, ప్రభుత్వము మాకు అండగా నిలవాలని మేము విజ్ఞప్తి చేస్తున్నాం" అని గీత కార్మికులు తెలిపారు.

తాటి చెట్టు జీవనాధారం తాటికల్లు ఆరోగ్యానికి మేలు"..

ప్రభుత్వం తాటి చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించి, గౌడ వృత్తికి మరింత స్థిరత తీసుకురావాలి. తాటి చెట్ల రక్షణతోనే,గౌడన్నల జీవనోపాధి కాపాడబడుతుంది.

తాటి కల్లు అమృతం కల్తీ మద్యం విషం!

గీత కార్మికుడు ఘనగని నాగేష్ ఎడ్జెర్ల సూచనలు..

తాటి కల్లు, ఈత కల్లు సహజమైన పోషక పదార్థాలతో నిండిన ఆరోగ్యకరమైన పానీయాలు. అయితే, సమాజంలో అధికంగా పెరిగిపోతున్న మద్యం అలవాటుతో యువత కల్తీ మద్యం వైపు ఆకర్షితమవుతూఆరోగ్యాన్ని పాడుచేసుకుంటున్నారు. ఈ విషయంపై ఎడిచెర్ల గీత కార్మికుడు ఘనగని నాగేష్ ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రజలకు కీలక సూచనలు చేశారు.

**కల్తీ మద్యం ప్రమాదకరమైనది!**

నాగేష్ స్పష్టంగా హెచ్చరిస్తున్నారు. "వైన్ షాపులలో దొరికే కల్తీ మద్యం అనేక అనారోగ్య సమస్యలకు కారణమవుతోంది. తాటి కల్లు, ఈత కల్లు మాదిరిగా సహజసిద్ధమైనది కాకుండా, ఇవి రసాయనాలతో కల్తీ చేసి తయారు చేయబడుతున్నాయి. దీని ప్రభావం వ్యక్తి ఆరోగ్యంపై దీర్ఘకాలికంగా తీవ్రంగా పడుతుంది."

ఎడ్జెర్ల గీత కార్మికుడు నాగేష్ విజ్ఞప్తి "స్వచ్ఛమైన తాటి కల్లు తీసుకోండి, కల్తీ మద్యం దూరం పెట్టండి!"

"నేటి యువత కల్తీ మద్యం వైపు మళ్లడం వల్ల, వారి ఆరోగ్య భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. మద్యం వలన కలిగే అనర్థాలు ఆలోచించి, మన సంప్రదాయమైన తాటి కల్లు, ఈత కల్లు వంటి సహజమైనఆరోగ్య పానీయాలను వినియోగించండి" అని నాగేష్ సూచిస్తున్నారు.

ఆరోగ్యంగా జీవించాలంటే సహజమైనది ఎంచుకోవాలి కల్తీ మద్యం నుంచి మీ కుటుంబాన్ని, మీ ఆరోగ్యాన్ని కాపాడుకోండి!

# చదువు పట్టా తోనే సంస్కారం నేర్చుకోవాలి.

## డప్పు గిన్నె గిన్నీస్ రికార్డు అల్పుడి మాటలు.






జనసముద్రంన్యూస్,25 ఫిభ్రవరి
జమ్మికుంట (టౌన్) ప్రతినిధి:

దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపు దిద్దుకొంటుంది అన్నట్లు గానే విద్యార్థులకు చదువు మంచి ఉజ్వల భవిష్యత్తును ఇస్తుందని రాష్ట్ర సీనియర్ మహిళా సామాజిక కార్యకర్త రాం.పద్మ మాట్లాడుతూ ఒక ప్రకటన లో సూచించారు.

డప్పు గిన్నె లో గిన్నీస్ రికార్డు కాదు. ఇవి అల్పుడి మాటలు.

చదువు పట్టా లో గిన్నీస్ రికార్డు సంపాదించాలి.

గ్రామంలో నేటి యువత ఇంకను ప్రాచీన కాలంలో ఉందని రాం.పద్మ ఆవేదన వ్యక్తం చేశారు.

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు చదివే పునాది అని చదువు క్లిషంగా, చేదుగా ఉన్నప్పటికినీ ఆ చదువు అందించే ఫలాలు మాత్రం తీయగా ఉంటాయని తెలిపారు.

గ్రామాలలోని ఆనాటి తరం మనుషులు నేటి యువతరాన్ని తప్పుదారి పట్టిస్తూ ఇంకా డప్పు వాయిస్తూనే వారి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. ఇప్పటికైనా విద్యార్థులలో కనువిప్పు కలిగి డిగ్రీలు పొంది గిన్నిస్ రికార్డులు సాధించాలి. అంతేగాని డప్పు గిన్నె చేతబట్టి గిన్నిస్ రికార్డులు అనడం కాదు అని హితబోధించారు.

డప్పు మన సంస్కృతి కాదని, డప్పు వాయిద్యం ఆ పూట మాత్రమే కడుపు నింపుతుందని పేర్కొన్నారు. ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విద్యార్థులకు యువతరానికి రాజ్యాంగం ద్వారా బడి, ఓటు అందించారు. అంతగానీ డప్పు మాత్రం అందించలేదు.

పాత పుంతలు మాని కొత్త పుంతలు (దారులు) వెతుక్కుంటూ ముందుకు సాగాలి.

డప్పు వాయిద్యానికి స్వస్తి పలికి నేటి యువత డిగ్రీలో పట్టాలు పొంది తమ ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి కోరారు.

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
जनासमुद्रम न्यूस Janasamudram News జన సముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
www.janasamudram.com
www.epaper.janasamudram.com
సంప్రదించండి..9494184136

## ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు జిల్లాలో సర్వం సిద్ధం

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 25

మహబూబబాద్ జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎన్నికల అధికారి అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అధ్యక్షతన ఎమ్మెల్సీ ఎన్నికల నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బంది తో ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు,



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27 న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సి ఎన్నికలు, ప్రభుత్వ, ఎన్నికల సంఘం ఆదేశాలు, సూచనల మేరకు పక్కాగా అమలు చేస్తూ ఎన్నికల నిర్వహణకు సిద్ధం అయినట్లు ఆయన తెలిపారు,

జిల్లాలో మొత్తం (16) పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, (1112) మంది మేల్, (551) మంది ఫిమేల్, మొత్తం (1663) మంది ఓటర్లు జిల్లాలో ఉన్నారని తెలిపారు,


ఎన్నికల సంఘం సూచనల మేరకు ఎన్నికల కేంద్రాలలో సీసీ కెమెరాలు, త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, పారిశుద్ధ్యం తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని, రేపు అనగా (26) రోజు ఫాతిమా హై స్కూల్ లో ఎన్నికల మెటీరియల్ పంపిణీ చేయడం జరుగుతుందని, రవాణా, భద్రత, వైద్య, తదితర సౌకర్యాలు, కల్పించి ఎన్నికలు నిర్వహణకు జిల్లా సిద్ధంగా ఉన్నామన్నారు,

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీర బ్రహ్మాచారి, ఎన్నికల నోడల్ అధికారులు డిసిఓ వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ మధుమోహన్ రాజు, బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, డి ఏ ఓ విజయనిర్మల, డిహెచ్ఓ మరియాన్న, డి ఎస్ ఓ ప్రేమ్ కుమార్, డిడి గ్రౌండు వాటర్ సురేష్, సిపిఓ సుబ్బారావు, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిపిఓ హరిప్రసాద్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, ఎన్నికల సూపర్డెంట్ మదన్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు

## కలెక్టరేట్ లోని వివిధ ప్రభుత్వ శాఖలను ఆకస్మికంగా తనిఖీ చేసిన,

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,







మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 25

మహబూబబాద్ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, కలెక్టరేట్లోని జిల్లా విద్యాశాఖఅధికారి కార్యాలయం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు,

ఈ సందర్భంగా ప్రభుత్వ శాఖలలో జరుగుతున్న కార్యకలాపాలను సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు, క్షేత్రస్థాయిలో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించాలని,ఉద్యోగులు క్రమం తప్పకుండా సమయపాలన పాటించాలని, సూచించారు,

ఉద్యోగుల హాజరు పట్టికను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు, వివిధసమస్యలపైప్రజలనుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తమ తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు,అనంతరం కేజీవిబి పాఠశాల, జిల్లా ప్రభుత్వ ప్రధాన హాస్పటల్ ను తనిఖీ చేశారు, వసతి గృహంలోని కిచెన్, క్లాస్ రూమ్, పరిసరాలను పరిశీలించారు, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డైట్ మెనూ ప్రకారం పక్కాగా ఉండాలని సూచించారు, షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, ప్రతి సబ్జెక్టులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచేందుకు విద్యార్థులకు మంచి విద్య బోధనలు అందించాలని, క్లాస్ రూమ్ లో పిల్లలతో స్వయంగా మాట్లాడుతూ వివరాలు అడిగి తెలుసుకున్నారు,

ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వచ్చిన వారికి అత్యుత్తమమైనవైద్యసేవలుఅందించాలని,హాస్పటల్లోని డయాలసిస్, దీర్ఘకాలిక, ఎన్సిడి, తదితర వైద్య సౌకర్యాలు వేగంగా కల్పించాలని, సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలన్నారు,

ఓపి రిజిస్టర్, వైద్య పరికరాలను పరిశీలించారు,

ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రవేశపెట్టిన పథకాలలో ముఖ్యమైనవి వైద్యం, ఆరోగ్యం అని ఆ సేవలలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సూచించారు,

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మాచారి, ప్రభుత్వ ఆసుపత్రి ఇన్చార్జి సూపర్డెంట్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్, డాక్టర్ లకావత్ వెంకట్, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీశ్వర్, సంబంధిత సిబ్బంది ఉన్నారు.




## గ్రామపంచాయతీ కార్యదర్శికి అండగా తోటి ఉద్యోగులు





జనసముద్రం న్యూస్ జైపూర్ ఫిబ్రవరి 25:

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ చెన్నూర్ మండలం (లింగంపల్లి )గ్రామపంచాయతీ కార్యదర్శి నయిముద్దీన్ కరీంనగర్ లోని ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు, మంగళవారం రోజున బాధితుడిని కరీంనగర్లోనిహాస్పిటల్ లో పరామర్శించిన మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, మండల పంచాయతీ అధికారుల సంఘంజిల్లా అధ్యక్షుడు శ్రీపతి బాపూరావు ఇతర అధికారులు, మంచిర్యాల జిల్లాలో పనిచేస్తున్న తోటి పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ ఉద్యోగులందరూ కలసి ఒక లక్ష 16 వేల రూపాయలను బాధితునికి అందజేశారు, ఈ కార్యక్రమంలో జన్నారం ఇంచార్జ్ ఎంపీడీవో ఉమర్ షరీఫ్, గ్రామపంచాయతీ కార్యదర్శుల మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పూదరి నరేందర్, కార్యదర్శి లకావత్ శ్రీనివాస్ నాయక్, అసోసియేట్ అధ్యక్షులు నాగరాజు, శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు సుమన్, మధుకర్, జంగు పాల్గొన్నారు

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

**- పట్టభద్రుల, టీచర్ల సమస్యలను గాలికి వదిలేసిన కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పాలి**

**- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ**



కరీంనగర్(జనసముద్రం న్యూస్):

ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకొని చొప్పదండి మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో పట్టభద్రుల ను కలిశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థుల కోసం విస్తృత ప్రచారం నిర్వహించి, బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ అంజిరెడ్డికి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్యలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గత పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టభద్రుల, ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి, వారి సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. అందుకేనిరుద్యోగ పట్టభద్రులు, టీచర్స్ గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ తగిన గుణపాఠం చెప్పారని, ఆ భయంతోనే నేడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేని పరిస్థితిని కొని తెచ్చుకుందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గత బిఆర్ఎస్ బాటలోనే నడుస్తుందన్నారు. నిరుద్యోగ పట్టభద్రులకు ప్రతినెల రూ.4000 ఇస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిందని, నేడు 14 నెలల కాలమైనా ఏ ఒక్కరికి నిరుద్యోగ భృతి ఇవ్వలేక పోయిందన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఒక్కో నిరుద్యోగి 54 వేల రూపాయలు బాకీ పడిందన్నారు. ఇక ఉద్యోగులు కనీసం రిటైర్మెంట్ బెనిఫిట్స్ పొందలేని పరిస్థితిలో ఉన్నారని, టీచర్స్ అనేక సమస్యలు ఇబ్బందులతో బాధపడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందన్నారు. పట్టభద్రుల, టీచర్స్ య్నొక్క సమస్యల పరిష్కారం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నిరుద్యోగ భృతి హామీతో నిరుద్యోగ పట్టబద్రుల ఓట్లు దండుకొని మోసం చేసిన కాంగ్రెస్ కు జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు కనీస బెనిఫిట్స్ కూడా అందించలేని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి టీచర్స్ కూడా తగిన బుద్ధి చెప్తారన్నారు. పట్టభద్రుల, ఉపాద్యాయులు సమస్యల కోసం కొట్లాడింది, ముఖ్యంగా 317 జీవో కు వ్యతిరేకంగా ఉద్యమించింది కేవలం బిజెపి మాత్రమే అని ఈ సందర్భంగా చెప్పారు. బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి ఆశీర్వదిస్తే పట్టభద్రుల, టీచర్స్ గొంతుకను శాసనమండలిలో వినిపించి, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో విలసాగరము అంజయ్య బద్దెనపల్లి రాజు రామడుగు ప్రశాంత్ అమరుగంటి మహేష్ రవి పెరుమాండ్ల హరీష్ కోలాపూరి కార్తీక్ మండల సతీష్ కాంతం కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపల్ సెక్రెటరీ కి వినతి పత్రం అందజేసిన మామిళ్ళ ముత్యాలు యాదవ్



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి.25)
జనసముద్రం న్యూస్

ఘట్కేసర్ పురపాలక సంఘం భవనాన్ని ఘట్కేసర్ ఎంపీడీవో ఆఫీసుకు మార్చుట కొరకై మున్సిపల్ శాఖ పరిపాలన విభాగ ముఖ్య కార్యదర్శికి వినతి పత్రం అందజేసిన ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిళ్ల ముత్యాలు యాదవ్.ఘట్కేసర్ పురపాలక సంఘంలో ఇటీవల కాలంలో ఆరు గ్రామాలు ఎదులాబాద్,ఘనాపూర్,అవుషాపూర్,అంకుషాపూర్,మర్ప ల్లిగూడెం మరియు మాదారం గ్రామాలు విలీనమైనందున ప్రస్తుతం ఉన్న పురపాలక సంఘ భవనం అందులో ఉన్న సదుపాయాలు మరియు అధికారుల,సిబ్బందికి చాంబర్స్ సరిపోనందున అదే విధంగా పార్కింగ్ ఇబ్బంది ఉన్నందున కావున ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా మున్సిపల్ ఆఫీసును ఎంపీడీవో ఆఫీసుకు మార్చుట కొరకై మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ కి ఆదేశాలు జారీ చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీకి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ ముదిరాజ్,మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్ ముదిరాజ్,ఈడబ్ల్యూఎస్ కాలనీ అధ్యక్షులు కేశవపట్నం ఆంజనేయులు,సెక్రటరీశశిధరంతదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డిని పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించండి

## మాజీ పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్



చొప్పదండి(జనసముద్రం న్యూస్):ఫిబ్రవరి.25:

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ సంస్థల అధినేత ఊట్కూరి నరేందర్ రెడ్డికి మద్దతిస్తూ మొదటి ప్రాధాన్యత సీరియల్ నెంబర్ 2 లో ఒకటవ నంబర్ వేసి గెలిపించాలని మాజీ పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నరేందర్ రెడ్డిని గెలిపించుకున్నట్లయితే మన ప్రభుత్వము మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో పట్టభద్రుల సమస్యలు తీర్చుకోవచ్చని, నూటికి నూరు శాతం కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమని పట్టబద్రులు ఎవరికి ఓటు వేయాలో తెలుసని, తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూస్తున్నారని నరేందర్ రెడ్డిపై దుష్ప్రచారం చేస్తున్న బిజెపి పార్టీకి తగిన బుద్ధి వచ్చేలా తీర్పునిస్తారని మాట్లాడడం జరిగింది.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram